ప్రజాశక్తి

సోమవారం 11 మార్చి 2024 8 పేజీలు





గుంటూరు పల్నాడు

అభివృద్ధి పనులకు అంతరాయం?

త్వరలో ఎన్నికల కోడ్ వస్తుందని హడావుడిగా పనులు - మంజూరైనా నిధుల్లేని పనులకు మంగళం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి



గుంటూరు నగరం ఏటి అగ్రహారంలో డ్రెయినేజీ పనులు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో అభివృద్ధి పనులు త్వరలో నిలిచిపోనున్నాయి. ఈనెల 15లోగా ఎన్నికల కోడ్ వస్తుందని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే జరుగుతున్నపనులను వీలైనంత వరకు ఈనెల 15లోగా పూర్తి చేయాలని ఆ తరువాత నిలిపివేయాల్సి వస్తుందనే సంకేతాలు ఇస్తున్నారు.దాదాపుగా చివరిదశకు వచ్చిన పనులను త్వరగా పూర్తిచేసేందుకు అధికారులు, కాంట్రాక్టర్లు వేగంగా పనిచేస్తున్నారు. కొన్ని పనులకు నిధులు మంజూరైనా టెండర్లు ఖరారు కాకపోవడం, టెండర్లు ఖరారైనా పనులు ప్రారంభించకపోవడంతో ఇప్పట్లో ఈ పనులు చేపట్టే అవకాశం లేదంటున్నారు.

ప్రస్తుతం రహదారులు, భవనాల శాఖ, పంచాయతీరాజ్, నీటిపారుదల, ఆయా పట్టణాల్లో మునిసిపల్ పరిపాలన శాఖల ఆధ్వర్యంలో దాదాపు రూ.300 కోట్ల పనులు జరుగుతున్నాయి. మరో రూ.200 కోట్ల వరకు పనులకు టెండర్లు పిలిచినా పనులు ప్రారంభం కాలేదు. ఉమ్మడి గుంటూరు జిల్లా మొత్తం మీద అన్ని మునిసిపాలిటీల్లో దాదాపు రూ.100 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయి. డ్రెయిన్లు, రహదారులు, పలు భవనాల నిర్మాణం వివిధ దశలో ఉన్నాయి. వీటిని నిలుపుదల చేసే అవకాశం ఉంది. అలాగే దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న అనేక ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేస్తున్నట్టు జీవోలు ఇచ్చినా ఇంత వరకు పనులు ప్రారంభం కాలేదు.

పేరేచర్ల-కొండమోడు రహదారి విస్తరణ పనులకు టెండర్లు ఖరారైనా పనులు ప్రారంభం కాలేదు. దీంతో ఈ పనులను వచ్చే ప్రభుత్వంలో చేపట్టే అవకాశం ఉంది. గుంటూరు ఛానల్ విస్తరణ, పొడిగింపు పనులకు సంబంధించి భూసేకరణకు నిధులు ఇవ్వకపోవడం వల్ల ఈ ప్రక్రియ కాగితాలకే పరిమితమైంది.గత ఐదేళ్లలో ఈ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా నిలిచిపోయాయి. గుంటూరులో భూగర్భ డ్రెయినేజి పనులకు మోక్షం లేదు. వరికపూడిశెలకు నిధులు ఇవ్వకపోవడం వల్ల టెండర్లు ఖరారైనా పనులు ప్రారంభం కాలేదు. గోదావరి-పెన్నా అనుసంధానం పథకం, వాటర్‌గ్రిడ్ వంటి పథకాలకు ఇప్పట్లో మోక్షం వచ్చేలా లేదు.

వివిధ శాఖల ఆధ్వర్యంలో ▶ 2లో

ద్రోహం చేసిన బిజెపిని ఓడించాలి

- సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య
- ఎస్‌బిఐ బ్రాంచీల వద్ద నేడు నిరసనలు
- పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్

ప్రజాశక్తి-సత్తెనపల్లి



సమావేశంలో మాట్లాడుతున్న గద్దె చలమయ్య

రాష్ట్రానికి అన్ని విధాల ద్రోహం చేసిన బిజెపిని, ఆ పార్టీతో జతకట్టిన టిడిపి, జనసేన పార్టీలను రాబోయే ఎన్నికలలో ఓడించాలని, రాష్ట్ర ప్రయోజనాలను కేంద్రంలో తాకట్టు పెట్టిన నిరంకుశ వైసిపిని ఓడించాలని సిపిఎం మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు గద్దె చలమయ్య పిలుపునిచ్చారు. స్థానిక పుతుంబాక భవన్లో ఎ.వీరబ్రహ్మం అధ్యక్షతన ఆదివారం జరిగిన సిపిఎం పట్టణ విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశాన్ని తిరోగమన దిశలో బిజెపి నడిపిస్తోందని, వ్యవసాయాన్ని దివాలా తీయించి కార్పొరేట్లకు కట్టబెట్ట బూనుకుందని విమర్శించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను నాలుగు కోడ్‌లుగా కుదించి హక్కులను హరిస్తోందని, ఇదే క్రమంలో దేశాన్ని మతోన్మాదం వైపు మళ్లించి ప్రజల మధ్య చిచ్చులు పెడుతోందని దుయ్యబట్టారు. నిరుద్యోగ సమస్య పెరుగుతున్నా పట్టించుకోవడం లేదని, పెట్రోలు, డీజిల్, గ్యాస్, ఇతర నిత్యావసర వస్తువుల ధరలు, పన్నులు విపరీతంగా పెంచిందన్నారు. ఈ సమస్యల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికి రామాలయ నిర్మాణం అంశాన్ని ముందుకు తెచ్చిందని, ప్రజల మధ్య మత చిచ్చు పెడుతోందని విమర్శించారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే బిజెపిని, దానికి మద్దతుగా నిలిచే పార్టీలను ఓడించాలని కోరారు. ఎన్నికల బాండ్ల పేరుతో బిజెపి కార్పొరేట్ శక్తుల దగ్గర నుండి పెద్ద మొత్తంలో డబ్బులను రాబట్టి అవినీతికి పాల్పడిందన్నారు. ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించాలని సుప్రీం కోర్టు ఆదేశించినా ఎస్‌బిఐ ఆ ఆజ్ఞలను ధిక్కరించిందని, ఇందుకు నిరసనగా ఎస్‌బిఐ బ్రాంచిల వద్ద సోమవారం చేపట్టే ధర్నాలో ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డి.విమల, నాయకులు జి.ఉమశ్రీ, ఎం.జ్యోతి, పి.ప్రభాకర్, ఆర్.పురుషోత్తం, షేక్ సాయిబా, సీనియర్ నాయకులు జి.వేమయ్య పాల్గొన్నారు.

ఐదేళ్లలోపు చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

- క్రమం తప్పకుండా టీకాలు, ఇతర మందులు
- తల్లిదండ్రుల్లోనూ అవగాహన కల్పించేలా కార్యక్రమాలు
- ప్రజాశక్తితో పల్నాడు జిల్లా జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బి.గీతాంజలి

8లో

17న మేనిఫెస్టో సభ

హాజరుకానున్న నరేంద్ర మోడీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్

2వ పేజీ



సిద్ధం సభకు బస్సులు.. ప్రయాణికుల అగచాట్లు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఆర్టీసీ బస్సుల్లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బాపట్ల జిల్లా మేదరమెట్లలో జరిగిన వైసిపి 'సిద్ధం' సభకు ఆర్టీసీ బస్సులను తరలించడంతో సాధారణ ప్రయాణికులకు అవస్థలు వచ్చిపడ్డాయి. సభకు పల్నాడు జిల్లా నుండి 300 బస్సులు వెళ్లటంతో సుదూర ప్రాంతాలకు బయలుదేరిన ప్రయాణికులకు బస్సులు దొరక్క అగచాట్లు పడ్డారు. జిల్లాలో సత్తెనపల్లి పిడుగురాళ్ల, మాచర్ల, చిలకలూరిపేట వినుకొండ, నర్సరావుపేట ఆర్టీసీ డిపోల పరిధిలో అద్దె బస్సులు కలిసి 430 ఆర్టీసీ బస్సులుండగా వీటిల్లో 300పైగా బస్సులను సిద్ధం సభకు తీసుకెళ్లారు. సత్తెనపల్లి డిపోలో 36 ఆర్టీసీ బస్సులు 15 అద్దె బస్సులు ఉండగా 36 ఆర్టీసీ బస్సులు 6 అద్దె బస్సులు సిద్ధం సభకు వెళ్ళాయి. దీంతో వివిధ అవసరాల కోసం బయలుదేరిన ప్రయాణికులు గంటల తరబడి బస్సుల కోసం నిరీక్షించాల్సి వచ్చింది. కొంతమంది ప్రయాణాలను మానుకోగా మరికొంతమంది ప్రైవేటు వాహనాల్లో అధిక ఛార్జీలు చెల్లించి రాకపోకలు సాగించాల్సి రావడంతో తీవ్ర అసహనానికి గురయ్యారు.

14న చలోఢిల్లీకి మద్దతుగా నిరసనలు

ప్రజాశక్తి-గుంటూరు

కనీస మద్దతు ధరల చట్టం చేయాలని, లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, తదితర డిమాండ్లతో ఈనెల 14వ తేదీ చలోఢిల్లీ పిలుపులో భాగంగా జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో, జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని రైతు, కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. ఆదివారం రైతు సంఘాల సమన్వయ సమితి, కార్మిక సంఘాల సమాశం బ్రాడీపేటలోని పిఎల్ రావు భవన్‌లో నిర్వహించారు. కిసాన్ ఫెడరేషన్ నాయకులు కె.శ్రీధర్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎఐకెఎస్ జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఎం.హనుమంతరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.శివాజీ, వ్యవసాయ కార్మిక జిల్లా కార్యదర్శి ఇ.అప్పారావు, ఎఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి కె.కోటయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.రంగారెడ్డి, ఏరువాక రైతు కూలీ సంఘం నాయకులు పి.కోటేశ్వరరావు, వివిధ సంఘాల నాయకులు యు.సత్యనారాయణ, రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 540 రైతు సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చాగా ఏర్పడి చేస్తున్న ఆందోళనను విచ్ఛిన్నం చేయడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం రకరకాల పద్ధతిలో కుట్ర చేస్తోందన్నారు. ▶ 2లో



సమావేశంలో పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు



దీక్షా శిబిరాన్ని ప్రారంభిస్తున్న వేములపల్లి వెంకటరామయ్య

ఎలా బతకాలో అర్థం కావడం లేదు

- అగ్ని ప్రమాద బాధిత పసుపు రైతుల ఆవేదన
- పదో రోజుకు రిలేదీక్షలు

ప్రజాశక్తి - దుగ్గిరాల

శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీలో అగ్ని ప్రమాదం సంభవించి పంట దగ్ధమైన తమకు పరిహారం ఇవ్వాలని బాధితుల చేపట్టిన నిరాహార దీక్షలు పదో రోజుకు చేరాయి. ఆదివారం శిబిరాన్ని బాధిత పసుపు రైతుల కమిటీ కన్వీనర్ వి.వెంకటరామయ్య, రైతు లంకిరెడ్డి నాగేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. కొల్లిపర మండలం వల్లభాపురానికి చెందిన రైతు నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ తన వయస్సు 72 ఏళ్లని, ఇకమీదట వ్యవసాయం చేయటానికి ఆరోగ్యం సహకరించే పరిస్థితి లేదని చెప్పారు. అగ్ని ప్రమాదంలో పంటను నష్టపోయిన తమకు పరిహారం ఇప్పించి ▶ 2లో

17న మేనిఫెస్టో సభ

హాజరుకానున్న మోడీ, చంద్రబాబు, పవన్

ప్రజాశక్తి - చిలకలూరిపేట

టిడిపి, జనసేన, బిజెపి మేనిఫెస్టో విడుదల సభ 17న మండలంలోని బొప్పూడిలో నిర్వహిస్తామని మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు చెప్పారు. ఎన్‌డిఎలోకి టిడిపి చేరినానంతరం జరుగుతున్న ఈసభకు రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల నుంచి 10-15 లక్షలమంది హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ మేరకు పట్టణంలోని తన నివాసంలో ఆదివారం విలేకర్లతో మాట్లాడారు. బొప్పూడి సమీపంలో 100 నుంచి 150 ఎకరాల పొలాలను సభ నిర్వహణ కోసం గుర్తించామని, రైతులతో మాట్లాడి బుధవారం నుండి సభ ఏర్పాట్లను ప్రారంభిస్తామని అన్నారు. సభకు ప్రధాని మోడీతోపాటు టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ హాజరవుతారని తెలిపారు. మూడు పార్టీల కలయికతో జగన్‌లో ఓటమి భయం మొదలైందని, మేనిఫెస్టో సభ తర్వాత వైసిపి అభ్యర్థులు పోటీ నుండి జారుకునే అవకాశం ఉందని ఎద్దేవ చేశారు.

విజయరామరాజుకు రాజారామ్ సాహితీ పురస్కారం

ప్రజాశక్తి-గుంటూరు

అభ్యుదయ రచయితల సంఘం నాయకులు డాక్టర్ పరుచూరి రాజారామ్ స్మారకార్థం అరసం గుంటూరు జిల్లా శాఖ 2003 నుండి నిర్వహిస్తున్న సాహితీ పురస్కారాన్ని 2024 సంవత్సరానికి ప్రసిద్ధ సాహితీవేత్త డాక్టర్ నక్కా విజయరామరాజుకు అందచేస్తున్నట్లు అరసం రాష్ట్ర కార్యదర్శి కె.శరత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 13న సాయంత్రం 6.30 గంటలకు గుంటూరు జిల్లా సీనియర్ సిటిజన్స్ సర్వీస్ ఆర్గనైజేషన్ ప్రాంగణంలో అరసం రాష్ట్ర కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ అధ్యక్షతన జరిగే సభలో సత్కారానికి రాజారామ్ కుమార్తె అజిత విజయరామరాజుకు అందచేస్తారని తెలిపారు. రూ.10 వేలు నగదు, జ్ఞాపిక, శాలువా అందించి సత్కరిస్తారని పేర్కొన్నారు. సభలో విజయరామరాజు కథాసంపుటి 'సుబ్బమ్మ మెస్ ఇతర కథలు'ను అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ ఆవిష్కరిస్తారని తెలిపారు. భట్టిప్రోలు మండలం ఐలవరంలో 1959లో జన్మించిన విజయరామరాజు వైద్యవృత్తిలో స్థిరపడి నిజామాబాద్‌లో నివాసం ఉంటున్నారని, ఇప్పటికి 130కిపైగా కథలు, రెండు నవలలు రచించారని తెలిపారు.

15న బహుజన భేరి మహాసభ

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

విజయవాడలో 15న జరిగే బహుజన సమాజ్‌వాది పార్టీ బహుజన భేరి మహాసభను జయప్రదం చేయాలని ఆ పార్టీ పొన్నూరు నియోజకవర్గ అభ్యర్థి యాతాటి కిషోర్ కోరారు. ఈ మేరకు పొన్నూరులో ఆదివారం ప్రచారం చేశారు. బిఎస్‌పి వ్యవస్థాపకులు కాన్షీరామ్ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించే సభకు మాయావతి హాజరవుతారని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు జె.నిరీక్షణరావు, డి.నాగరాజు, ఎ.వినోద్ కుమార్ పాల్గొన్నారు.

శివ జయంతి వేడుకల్లో పురంధేశ్వరి

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతిలోని నెక్కల్లు సమీపంలో బ్రహ్మ కుమారీస్ యూనివర్సల్ పీస్ రిట్రీట్ సెంటర్‌లో ఆదివారం 88వ త్రిమూర్తి శివ జయంతి నిర్వహించారు. బిజెపి



రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురంధేశ్వరి హాజరై మాట్లాడుతూ మతాల మధ్య గొడవలు, హత్యాకాండలు గురించి ప్రసార మాధ్యమాలలో చూస్తూ ఉంటామని, మతం అనే చట్రంలో ఇరుక్కుపోయి ఉన్నంత వరకు అవి కొనసాగుతూ ఉంటాయని అన్నారు. ఆధ్యాత్మిక స్థాయికి ఎదిగితే మతం అనే మాటకు అర్థం లేకుండా పోతుందన్నారు. అనంతరం శివలింగాల దివ్య దర్శనం, జ్యోతి ప్రజ్వలన జెండా వందనం, కేక్ కట్ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. సవితా దీదీ, శాంతా, పరిపూర్ణానంద, భక్త చైతన్యానంద, పి.నాగభూషణం పాల్గొన్నారు.

రోశయ్య విగ్రహ ఏర్పాటుపై వివాదం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



గుంటూరులోని పట్టాభిపురం వద్ద మాజీ ముఖ్యమంత్రి కె.రోశయ్య విగ్రహం ఏర్పాటుపై వివాదం ఏర్పడింది. కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్ ఆధ్వర్యంలో విగ్రహం ఏర్పాటుకు ప్రయత్నించగా కార్పొరేషన్ అధికారులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు పలువురు ఈ ప్రాంతాన్ని సందర్శించి విగ్రహ కమిటీకి మద్దతు పలికారు. వైయస్సార్ విగ్రహాలు నగరంలో చాలాచోట్ల ఉన్నాయని ఆ విగ్రహానికి లేని అభ్యంతరాలు రోశయ్య విగ్రహానికి ఎందుకు వచ్చాయని చంద్రశేఖర్ ప్రశ్నించారు. అధికారులతో చర్చలు జరిపినా స్పందించని నేపథ్యంలో టిడిపి ఆర్యవైశ్య సంఘం నాయకులు శనివారం రాత్రి ఆందోళనకు దిగారు. ఆర్యవైశ్యులకు మద్దతుగా డాక్టర్ చంద్రశేఖర్ స్పందించారు. ఆందోళన జరుగుతున్న ప్రాంతానికి ఆదివారం ఉదయమే వెళ్లి సంఘీభావంగా మాట్లాడుతూ సుమారు 40 ఏళ్లు రాష్ట్రానికి సేవలు అందించిన కొణిజేటి రోశయ్యకు కనీస గౌరవం ఇవ్వడం కూడా జగన్ ప్రభుత్వానికి ఇష్టం లేదన్నారు. టిడిపి ఆధ్వర్యంలో విగ్రహం ఏర్పాటు చేస్తున్నందునే కార్పొరేషన్ అధికారుల ద్వారా వైసిపి ఇబ్బందులకు గురి చేస్తుందని ఆయన చెప్పారు. ఆర్యవైశ్యుల ఆత్మగౌరవానికి గుర్తింపుగా ఎదిగిన రోశయ్య విగ్రహ ఏర్పాటుపై వైసిపి అనవసరమైన రాద్ధాంతం చేస్తుండటాన్ని ఆయన ఈ సందర్భంగా ఖండించారు. అనంతరం స్థానిక కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్ బాబు మాట్లాడుతూ 2022లో కౌన్సిల్ ఆమోదం పొందిన ఈ విగ్రహ ఏర్పాటుపై ఇప్పుడు టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించిన తీరు సమంజసం కాదన్నారు. తాము అన్ని విధాల అనుమతులతోనే విగ్రహ ఏర్పాటుకు సిద్ధమయ్యామని, కానీ రాజకీయంగా తమను అణగదొక్కాలనే ఉద్దేశంతోనే ఓ నాయకుడు తమపై రాత్రికి రాత్రి అధికారులను ప్రయోగించారని స్పష్టం చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులైన వలివేటి కష్ణ, కొనకళ్ల సత్యం, ఆళ్ళం శేఖర్ పాల్గొన్నారు.



వర్సిటీలో సావిత్రిబాయి పూలేకు ఘన నివాళులు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

మహాత్మ జ్యోతిరావు పూలే అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యయన కేంద్రం సమన్వయకర్త ఆచార్య ఎం.త్రిమూర్తిరావు అధ్యక్షత వహించారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలో వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బహుజన వర్గాల కోసం అలుపెరిగిన పోరాటం చేసిన భారతీయ మహిళ సంఘసంస్కర్తగా సావిత్రిబాయి పూలే నిలుస్తారన్నారు. మహిళల చదువుల కోసం అహర్నిశలు కృషిచేసిన సావిత్రిబాయి పూలే ఆదర్శనీయురాలి అన్నారు. దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా, బడుగులకు బడులు నడిపిన విద్యా మూర్తిగా నిలుస్తారని చెప్పారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిడిసి డిన్ ఆచార్య కె.మధుబాబు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళా లోకానికి ఆదర్శప్రాయంగా నిలుస్తారన్నారు. కార్యక్రమంలో దూరవిద్య కేంద్రం డైరెక్టర్ డాక్టర్ బి.నాగరాజు, అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య అశోక్‌కుమార్, సోషియలజి విభాగాధిపతి ప్రొఫెసర్ వి.వెంకటేశ్వర్లు, దూరవిద్య పరీక్షల కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ కె.సోమశేఖర్, సిఇ రెడ్డి ప్రకాష్‌రావు, కోటి యాదవ్ పాల్గొన్నారు.

'యాదవులకు సముచిత స్థానం కల్పిస్తేనే మద్దతు'

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్



యాదవులకు రాజకీయ గుర్తింపు ఇవ్వాలని రాజ్యసభ సభ్యులు పిఎంఆర్ సంస్థ చైర్మన్ బీద మస్తాన్‌రావు అన్నారు. కుంచనపల్లిలోని ఓ హోటల్లో అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళరావు యాదవ్ అధ్యక్షతన ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన బీద మస్తాన్‌రావు మాట్లాడుతూ బీసీలకు 10 సీట్లు కూడా లేకపోవడం బాధాకరమన్నారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు ఏ రాజకీయ పార్టీ అయితే ప్రాధాన్యత ఇస్తుందో ఆ పార్టీలకి అండదండలు ఉంటాయని అన్నారు. ప్రతి జిల్లాలో శ్రీకష్ణ మందిరం ఏర్పాటు చేయాలని, రాజధానిలో 20 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కోరారు. వెంగళరావు యాదవ్ మాట్లాడుతూ ప్రతి జిల్లాలో విద్యాపరంగా వెనుకబడిన పశువుల కాపరుల పిల్లల విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలని కోరారు. యాదవ్ కార్పొరేషన్‌కు రూ.2 వేల కోట్లు కేటాయించాలని, రాబోయే ఎన్నికల్లో 25 అసెంబ్లీ, ఐదు పార్లమెంటు సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం నందు యాదవ సామాజిక వర్గానికి సంబంధించి ఒక మఠం ఏర్పాటు చేయాలన్నారు. తిరుమలలో శరభయ్య విగ్రహం ఏర్పాటు చేయాలని శ్రీకృష్ణదేవరాయలు యాదవ్ విగ్రహాలు తిరుమల కూడల్లో ఏర్పాటు చేయాలని కోరారు. దేవస్థానంలో యాదవులకు శాశ్వత సభ్యత్వం కల్పించాలన్నారు. యాదవులు పశువులు మేపుకోడానికి ప్రతి గ్రామంలో బంజర భూములను కేటాయించాలని కోరారు. సమ్మేళనంలో మాజీ ఎమ్మెల్సీ స్వామి యాదవ్, టిటిడి పాలకమండలి సభ్యులు మెరుసు నాగసత్య, అఖిల భారతీయ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్న రామచంద్ర యాదవ్, దానబోయిన సుందరరావు యాదవ్ పాల్గొన్నారు. అనంతరం ఏలూరు జిల్లా కైకలూరుకు చెందిన బిఎస్ఆర్ యాదవ్‌ని అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర యువజన అధ్యక్షునిగా, తిరుపతి జిల్లాకు చెందిన చిట్టిబోయిన శంకర్‌యాదవ్‌ను యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

వెల్లలూరులో పొంగళ్ల మహోత్సవం

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్ : మండలంలోని వెల్లలూరులో ఉన్న అంకమ్మ తల్లి (తన్నీరు) పొంగళ్ల మహోత్సవం ఆదివారం నిర్వహించగా ఆలయాన్ని మాజీ ఎమ్మెల్యే డి.నరేంద్ర కుమార్ సందర్శించి పట్టు వస్త్రాలు సమర్పించారు. కార్యక్రమంలో టి.నాగరాజు, అంకమ్మరావు, వెంకటేశ్వర్లు, సారథి, హరిప్రసాద్, నాగేశ్వరరావు, మురళి, ఉగ్ర నరసింహ, వెంకటకృష్ణ, రామకృష్ణ, కాలేశ్వరరావు పాల్గొన్నారు.

14న చలోఢిల్లీకి మద్దతుగా నిరసనలు

(మొదటి పేజీ తరువాయి)

వీటిని తట్టుకుని ఐక్య కార్యాచరణతో ఢిల్లీలో పెద్ద ఎత్తున ఆందోళన ఉద్యమం నడుస్తోందని చెప్పారు. అందులో భాగంగానే ఈనెల 14వ తేదీ చలోఢిల్లీ కార్యక్రమం చేపట్టామని, ఢిల్లీ రామలలీలా మైదానంలో లక్షలాది మందితో బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా గుంటూరు జిల్లా కేంద్రంలో, అన్ని మండల కేంద్రాల్లో నిరసనలు చేపట్టాలని రైతులకు, కార్మికులకు పిలుపునిచ్చారు. ఔ

ఎలా బతకాలో అర్థం కావడం లేదు

(మొదటి పేజీ తరువాయి)

ఆదుకోవాలని కోరారు. ఇప్పటికే ఎలా బతకాలో అర్థం కాక మానసికంగా వేదనకు గురవుతున్నామని వాపోయారు. ఆరేడేళ్లుగా పండిన పంటను పండినట్లు కోల్డ్ స్టోరేజీలో పెట్టామని, 700 బస్తాల పంట మంటల్లో బూడిదైందని ఆవేదనకు గురయ్యారు. పొన్నూరు మండలం మాచవరానికి చెందిన రైతు వెలగా ప్రశాంత్ మాట్లాడుతూ వ్యవసాయం మీద ఆసక్తితో ఏడెకరాల్లో పసుపు సాగు చేయగా 173 బస్తాల దిగుబడి వచ్చింది. సరైన ధర లేకపోవడంతో ధర వచ్చాక అమ్ముకుందామనే ఉద్దేశంతో పంట మొత్తాన్ని కోల్డ్ స్టోరేజీలో నిల్వ చేశామని, తీరా అగ్ని ప్రమాదంలో బుగ్గి అయ్యిందని తెలిపారు. ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. దీక్షల్లో పసుపు రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ జొన్న శివశంకర్, బాధిత రైతు కమిటీ కో-కన్వీనర్ ఎం.శివసాంబిరెడ్డి, నాయకులు జె.బాలరాజు, వై.బ్రహ్మేశ్వరరావు, సిహెచ్ పోతురాజు, ఎ.శ్రీనివాసరావు, ఎన్.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు అంతరాయం?

(మొదటి పేజీ తరువాయి)

విలేజ్ క్లినిక్‌లు, అంగన్‌వాడీ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, గ్రామ వార్డు సచివాలయాల శాశ్వత భవనాల నిర్మాణం పలు గ్రామాల్లో వివిధ దశల్లో ఉన్నాయి. వీటిని ఎప్పటికి పూర్తి చేస్తారన్నదీ తెలియడం లేదు. ఎన్నికల కోడ్ రాగానే పనులు నిలుపుదల చేస్తారని చెబుతున్నారు. జగనన్న కాలనీల్లో దాదాపు 30 వేల ఇళ్ల నిర్మాణం జరుగుతోంది. ఇందుకు సంబంధించిన పనులన్నీ కూడా లబ్ధిదారులు చొరవ తీసుకుని పూర్తిచేసుకుంటే తప్ప కాంట్రాక్టు ప్రాతిపదికన నిర్మించే పనులు మాత్రం ముందుకు వెళ్లేపరిస్థితి కన్పించడం లేదు. ఇప్పటికే ఇళ్లు పూర్తిచేసుకున్న వారికి బిల్లులు రావడం లేదు. ఇప్పటి వరకు ప్రారంభంకాని పనులను చేపట్టేందుకు కాంట్రాక్టర్లు కూడా ఆసక్తి చూపడంలేదు. గత ప్రభుత్వం ఎన్నికల ముందు నిధులు నిలుపుదల చేసినట్టే కొన్ని నెలలుగా కాంట్రాక్టర్లకు బిల్లులు రాకపోవడం వల్ల ఇప్పటికే భారీ పనులు కాగితాలకే పరిమితం చేశారు.

నేడు విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : మండలంలోని నేలపాడులో నిర్మించిన 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఎమ్మెల్యే శివకుమార్ సోమవారం ప్రారంభిస్తారని డిఇ వివి చిరంజీవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు రూ.6.5 కోట్లతో దీన్ని నిర్మించామని, ప్రారంభోత్సవానికి తెనాలి మున్సిపల్ చైర్‌పర్సన్ టి.రాధికా రమేష్, ఇతర ప్రముఖులు హాజరవుతారని పేర్కొన్నారు.

పిల్లల్లో ప్రశ్నించేతత్వం పెరగాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జీతం కోసమే కాకుండా జీవితంలో అన్ని పరిస్థితులనూ ఎదుర్కొనేలా పిల్లలను తయారు చేయాలని అది విద్య ద్వారానే సాధ్యమవుతుందని ఐఆర్ఎస్ అధికారి ఈదర రవికిరణ్ అన్నారు. శ్రీనాథ సాహితీ పరిషత్ ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణంలోని శాఖా గ్రంధాలయంలో ఆదివారం తల్లిదండ్రులు, విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో ప్రశ్నించేతత్వం పెరగాలని, నేటి చాట్ జీపీటీ యుగంలో ఒట్టి జ్ఞాపకశక్తికీ, బట్టీ చదువులకీ చోటే లేదన్నారు. మార్కులు, ర్యాంకులపై వేలం వెర్రి తగ్గాలని, సజనాత్మకత, భావ ప్రకటనా సామర్థ్యం లాంటి జీవన నైపుణ్యాలే భవిష్యత్తు ఉద్యోగాలకు కీలకమని చెప్పారు. ఇంగ్లీషులో పట్టు సాధించాలంటే ముందు మాతభాష బాగా రావాలన్నారు. తెలుగును నిర్లక్ష్యం చేయడం వలన విద్యార్థులకు విద్యా వ్యవస్థకు ఎంతో నష్టమని, కనీసం రెండో భాషగా తీసుకుని తెలుగును బాగా నేర్చుకోవాలన్నారు. విద్యార్థులు ఆంగ్ల దినపత్రికలతో పాటు తెలుగు దినపత్రికలను చదవాలని సూచించారు. చిన్నతనం లోనే మంచి లక్షణాలు నడవడిక పెంపొందించుకోకపోతే జీవితం యాంత్రికమైపోతుందన్నారు. విద్యారంగంలో రావలసిన మార్పులు, రెగ్యులర్ స్కూళ్లకు ఉన్న ప్రత్యామ్నాయాల గురించి తల్లిదండ్రుల అవగాహన కోసం వీడియోలు సంకలనం చేయడం జరిగిందని, https://t.ly/ bXYez అనే లింకు వద్ద ఈ వీడియోలు చూడవచ్చని తెలిపారు.కార్యక్రమంలో శ్రీనాథ సాహితీ పరిషత్ కార్యదర్శి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ముఖాముఖి లో మాట్లాడుతున్న ఐఆర్ఎస్ అధికారి ఠరవి కిరణ్



ప్రశాంతంగా గురుకుల విద్యాలయాల ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

2024-2025 విద్యా సంవత్సరానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో ఐదో తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న బాలురు మరియు బాలికలకు ప్రవేశ పరీక్ష ఆదివారం నిర్వహించారు. సత్తెనపల్లి మండలం రామకృష్ణాపురం సాంఘిక సంక్షేమ బాలకల గురుకుల విద్యాలయం,బాలుర గురుకుల విద్యాలయాల్లో ప్రవేశానికి ప్రవేశ పరీక్ష నిర్వహించారు.అలాగే, ఇంటర్ ప్రవేశానికి కూడా ప్రవేశ పరీక్ష నిర్వహించారు. బాలికల గురుకుల విద్యాలయంలో జరిగిన ఐదోతరగతి ప్రవేశ పరీక్షకు 190 మంది దరఖాస్తు చేసుకోగా 155మంది హాజరయ్యారు.

ఇంటర్ ప్రవేశ పరీక్షకు 228 మంది దరఖాస్తు చేసుకోగా 209 మంది హాజరయ్యారు. బాలురు గురుకుల విద్యాలయాల్లో జరిగిన ఐదో తరగతి ప్రవేశ పరీక్షకు 212 మంది దరఖాస్తు చేసుకోగా 160మంది హాజరయ్యారు. ఇంటర్ ప్రవేశ పరీక్షకు 104 మంది విద్యార్థులకు గాను 90 మంది హాజరయినట్లు సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయ ప్రిన్సిపాల్ శైలజ తెలిపారు. ప్రవేశ పరీక్షకు బాల బాలికల తో పాటు వారి తల్లిదండ్రులు కూడా హాజరయ్యారు.

టిడిపి లీగల్ సెల్ కార్యదర్శిగా జయరాం



ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శిగా .సత్తెనపల్లి పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది అనుమోలు జయరాం నియమితులయ్యారు. టిడిపి అధినాయకత్వం ఆదివారం ఉత్తర్వులు జారీచేసింది. టిడిపి బలోపేతానికి ఆయన కృషి చేశారు. ఈ సందర్భంగా జయరాం మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యదర్శి గా నియమించిన జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కు,రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెనాయుడు మరియు సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ శ్రేణులకు చట్టపరమైన సేవలను నిరంతరం అందిస్తానని చెప్పారు. టిడిపి లీగల్ సెల్ కార్యదర్శిగా నియమితులైన జయరాంను పలువురు న్యాయవాదులు, టిడిపి లీగల్ సెల్ న్యాయ వాదులు, టిడిపి నాయకులు అభినందించారు.



'సిద్ధం'తో ప్రయాణికులకు ఇబ్బంది

ప్రజాశక్తి-వినుకొండ

ఆర్టీసీ బస్సులంటే ప్రజలకు సురక్షిత ప్రయాణం అందించే వాహనాలు కానీ సభలకు జనాన్ని తరలించే రథాల్లా మారాయి. బాపట్ల జిల్లా మేదరమెట్లలో వైసీపీ నిర్వహిస్తున్న సభకు వేలాదిగా ఆర్టీసీ బస్సులను తరలించారు. సిఎం వద్ద స్వామి భక్తిని చాటుకునేందుకు ఆర్టీసీ యాజమాన్యం సాధారణ ప్రయాణికుల ఇక్కట్లను పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి . వినుకొండ ఆర్టీసీ డిపో నుండి బస్సులన్నీ వైసీపీ సిద్ధం సభకు వెళ్లడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. రోజువారిలా ఆర్టీసీ బస్సులు సమయానికి అందుబాటులో ఉంటాయని యధావిధిగానే ముసలీముతక, పిల్లాపాపలు వారి గమ్య స్థానాలకు వెళ్లేందుకు ఆర్టీసీ డిపోకు వచ్చారు. గంటలసేపు వేచి ఉన్నా బస్సులు రాకపోవడంతో పడిగాపులు కాయాల్సి వచ్చింది. సమయానికి బస్సులు రాకపోవడంతో డిపోలో ఎంక్వయిరీ వద్దకు వెళ్లి ప్రయాణికులు ప్రశ్నించారు. బస్సులు అందుబాటులో లేవని సభకు వెళ్లాయని చెప్పారు.

వినుకొండ డిపో నుండి 60 బస్సులు సిద్ధం సభకు వెళ్లడంతో సుదూర గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు కష్టాలకు గురయ్యారు. సోమవారం తెల్లవారుజామున 5 గంటల వరకు బస్సులు ఉండవని ఎంక్వయిరీ సిబ్బంది చెప్పడంతో ప్రయాణికులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడింది.

కోడిపందేలు నిర్వాహకులు అరెస్టు

ప్రజాశక్తి-దుగ్గిరాల

మండలంలోని శృంగారపురం గ్రామం సమీపంలో ఉన్న డొంక రోడ్డులో ఆదివారం కోడిపందేలు నిర్వహిస్తున్న నలుగురిని అదుపులో తీసుకొని వారి వద్ద నుండి రూ.8,400 నగదు, ఒక కోడిపుంజును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై బి మహేంద్ర తెలిపారు. ఇదే క్రమంలో పెనుమూలి గ్రామంలో అనుమతి లేకుండా అధిక ధరలకు అక్రమంగా మద్యం విక్రయిస్తున్న పోలిమెట్ల నాగేశ్వరావు అనే వ్యక్తిని అదుపులో తీసుకొని అతని వద్ద నుండి 12 క్వార్టర్ మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

'రైతు పక్షపాతి నరిసేటి గురవయ్య'

ప్రజాశక్తి-సత్తెనపల్లి

రైతు పక్షపాతి నర్సిటి గురవయ్య అని,ఉద్యోగరీత్యా ఉపాధ్యాయులు అయినా నిరంతరం రైతు సమస్యలపై గురవయ్య అలుపెరగని పోరాటం చేశారని సి పి ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం పల్నాడు జిల్లా సత్తెనపల్లి లో కమ్యూనిస్ట్ నాయకుడు నరిశెట్టి గురవయ్య ఆరవ వర్ధంతి సభలో ఆయన పాల్గొన్నారు.ముందుగా అయన గురవయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కన్నా లక్ష్మీ నారాయణ కూడా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్లినేడి రామస్వామి, మాజీ వైస్ చైర్మన్ నాగేశ్వరరావు, సి పి ఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ , సత్తెనపల్లి కార్యదర్శి ఇర్మీయా, ఎఐటియుసి నాయకులు కంబాల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

IN THE COURT OF THE HONOURABLE ADDITIONAL SENIOR CIVIL JUDGE: NARASAROAPET"
"DEBTOR IP NO. 6 OF 2024"

Between :
Shaik.Shakeela W/o.Babu R/o. Pedda chereru, Narasaraopet.
...Petitioner"

AND"

1)P. Venkata Ramana, Nurse in Gaddam Haribabu Hospital, Narasaraopet town, mandal Palnadu (Dist).
2) Premkumar, Compounder In Gaddam Haribabu Hespital, Narasaraopet town, mandal, Palnadu Dist."
3)Krishnaveni, Cleaner in Gaddam Haribabu Hospital, Narasaraopet town, mandal, Palnadu (Dist).
4)Immakkala yestheru w/o Prabhakar, chit Business, R/o Pedda cheruru,Narasaraopet town, mandal, Palnadu (Dist).
5)Orchu Nagaraju S/o Ramarao R/oPedda cheruru,Narasaraopet town, mandal, Palnadu (Dist).
6) Dasari Yamalaiah Pavan Finance Business, Residing at Ratnam Bar and Restaurant,Narasaraopet town, mandal, Palnadu (Dist).
7) Shaik Baji Saida S/o Khadar masthan,R/o Pedda cheruru,Narasaraopet town, mandal, Palnadu (Dist).
8) Pajjala suguna w/o. venkateswarlu, R/o Burampet, Narasaraopet

సదరు పై నెం. ఐపిలోని పిటిషనర్ తనను ఇన్సాల్వెంట్‌గా ప్రకటించమని పైన తెలిపిన రెస్పాండెంట్‌లపై ఐ.పి దాఖలు చేసి యున్నారు. సదరు పిటిషన్ పైన ఉదహరించిన రెస్పాండెంట్‌లు 1 నుండి 8 వరకు కాకుండా ఇంకా ఎవరికైనా బాకీ ఉన్న ఎడల మీరు స్వయంగా కాని లాయర్ గారి ద్వారా కాని ది. 11-03-2024న ఉదయం 10.30 ని.లకు పై కోర్టువారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపనలు తెలుపుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం వాయిదా ది. 11-03-2024

ఇట్లు
షేక్ మీరావలి, పిటిషనర్ తరపు న్యాయవాది
నరసరావుపేట

బహిరంగ ప్రకటన
మహారాజశ్రీ రాజాం జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వారి కోర్టులో
CC.302/2016

ఫిర్యాది:-యం/ఎస్ ఇ.ఐ.డి ప్యారీ ఇండియా లిమిటెడ్, సంకిలి
మరియు: -
ముద్దాయి :- నదిగాం డానియేల్
టు,
నదిగాం డానియేల్, తండ్రి యేసు, సంతగుడిపాడు గ్రామం, రొంపిచెర్ల మండలం మరియు పి.ఎస్., లిమిట్స్, గుంటూరు జిల్లా.

పై నెంబరు. సీసీ. నెం. 302/16 ఎన్.ఐ యాక్ట్ కేసులో మీపై కోర్టు వారు N.B.W జారీ చేసియున్నారు. కానీ మీరు కోర్టు వారు పంపించిన N.B.W లో తప్పించుకొని పోలీసు వారికి దొరకకుండా తిరుగుచున్నారు. ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున కోర్టు వారు ఈ బహిరంగ ప్రకటన ద్వారా పై కేసు తే. 15.04.2024 దికు వాయిదా వేయబడినదని తెలియజేయుచున్నాము. కావున **తే. 15.04.2024 దిన** గానీ ముందుగా గానీ **ఉదయం 10-30 గం॥ల**కు మీరు కోర్టు యందు హాజరు అయి మీ యొక్క వాదనను కోర్టు వారికి వినిపించవలసిందిగా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. లేని యెడల మీపై పరోక్షంగా సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకోబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది. పై విషయం జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు రాజాం వారి ఆదేశం మేరకు ఈ ప్రకటన ఇవ్వడం జరిగినది.

సిహెచ్.శంకరరావు, అడ్వకేట్,
సెల్:9491322344, రాజాం

బహిరంగ ప్రకటన
మహారాజశ్రీ రాజాం జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వారి కోర్టులో
CC.121/2017

ఫిర్యాది:-యం/ఎస్ ఇ.ఐ.డి ప్యారీ ఇండియా లిమిటెడ్, సంకిలి
మరియు: -
ముద్దాయి :- దోరాడ్ల మన్నేబాబు
టు,
దోరాడ్ల మన్నేబాబు, తండ్రి పెద మంచియ్య, గుట్లపల్లి గ్రామం, పోస్టు, గొల్లపల్లి మండలం, పి.ఎస్., లిమిట్స్, గుంటూరు/పల్నాడు జిల్లా.

పై నెంబరు. సీసీ. నెం. 121/17 ఎన్.ఐ యాక్ట్ కేసులో మీపై కోర్టు వారు N.B.W జారీ చేసియున్నారు. కానీ మీరు కోర్టు వారు పంపించిన N.B.W లో తప్పించుకొని పోలీసు వారికి దొరకకుండా తిరుగుచున్నారు. ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున కోర్టు వారు ఈ బహిరంగ ప్రకటన ద్వారా పై కేసు తే. 15.04.2024 దికు వాయిదా వేయబడినదని తెలియజేయుచున్నాము. కావున **తే. 15.04.2024 దిన** గానీ ముందుగా గానీ **ఉదయం 10-30 గం॥ల**కు మీరు కోర్టు యందు హాజరు అయి మీ యొక్క వాదనను కోర్టు వారికి వినిపించవలసిందిగా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. లేని యెడల మీపై పరోక్షంగా సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకోబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది. పై విషయం జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు రాజాం వారి ఆదేశం మేరకు ఈ ప్రకటన ఇవ్వడం జరిగినది.

సిహెచ్.శంకరరావు, అడ్వకేట్,
సెల్:9491322344, రాజాం

బహిరంగ ప్రకటన
మహారాజశ్రీ రాజాం జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వారి కోర్టులో
CC.259/2018

ఫిర్యాది:-యం/ఎస్ ఇ.ఐ.డి ప్యారీ ఇండియా లిమిటెడ్, సంకిలి
మరియు: -
ముద్దాయి :- మతంగి మహేష్ బాబు
టు,
మతంగి మహేష్ బాబు, తండ్రి హేసోబు, సంతగుడిపాడు గ్రామం, రొంపిచెర్ల మండలం మరియు పి.ఎస్., లిమిట్స్., గుంటూరు జిల్లా.

పై నెంబరు. సీసీ. నెం. 259/18 ఎన్.ఐ యాక్ట్ కేసులో మీపై కోర్టు వారు N.B.W జారీ చేసియున్నారు. కానీ మీరు కోర్టు వారు పంపించిన N.B.W లో తప్పించుకొని పోలీసు వారికి దొరకకుండా తిరుగుచున్నారు. ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున కోర్టు వారు ఈ బహిరంగ ప్రకటన ద్వారా పై కేసు తే. 15.04.2024 దికు వాయిదా వేయబడినదని తెలియజేయుచున్నాము. కావున **తే. 15.04.2024 దిన** గానీ ముందుగా గానీ **ఉదయం 10-30 గం॥ల**కు మీరు కోర్టు యందు హాజరు అయి మీ యొక్క వాదనను కోర్టు వారికి వినిపించవలసిందిగా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. లేని యెడల మీపై పరోక్షంగా సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకోబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది. పై విషయం జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు రాజాం వారి ఆదేశం మేరకు ఈ ప్రకటన ఇవ్వడం జరిగినది.

సిహెచ్.శంకరరావు, అడ్వకేట్,
సెల్:9491322344, రాజాం

బహిరంగ ప్రకటన
మహారాజశ్రీ రాజాం జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వారి కోర్టులో
CC.295/2018

ఫిర్యాది:-యం/ఎస్ ఇ.ఐ.డి ప్యారీ ఇండియా లిమిటెడ్, సంకిలి
మరియు: -
ముద్దాయి :- అయినుమల కోటేశ్వరరావు
టు,
అయినుమల కోటేశ్వరరావు, తండ్రి ఆదాము, కొప్పురుకొండ గ్రామం, వినుకొండ మండలం మరియు పి.ఎస్., లిమిట్స్., గుంటూరు/పల్నాడు జిల్లా.

పై నెంబరు. సీసీ. నెం. 295/18 ఎన్.ఐ యాక్ట్ కేసులో మీపై కోర్టు వారు N.B.W జారీ చేసియున్నారు. కానీ మీరు కోర్టు వారు పంపించిన N.B.W లో తప్పించుకొని పోలీసు వారికి దొరకకుండా తిరుగుచున్నారు. ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున కోర్టు వారు ఈ బహిరంగ ప్రకటన ద్వారా పై కేసు తే. 15.04.2024 దికు వాయిదా వేయబడినదని తెలియజేయుచున్నాము. కావున **తే. 15.04.2024 దిన** గానీ ముందుగా గానీ **ఉదయం 10-30 గం॥ల**కు మీరు కోర్టు యందు హాజరు అయి మీ యొక్క వాదనను కోర్టు వారికి వినిపించవలసిందిగా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. లేని యెడల మీపై పరోక్షంగా సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకోబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది. పై విషయం జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు రాజాం వారి ఆదేశం మేరకు ఈ ప్రకటన ఇవ్వడం జరిగినది.

సిహెచ్.శంకరరావు, అడ్వకేట్,
సెల్:9491322344, రాజాం



సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

సావిత్రి బాయ్ పూలే 127 వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎన్‌జిఒ సెంటర్ లో బీసీ సంఘ నాయకులు మంగళ పూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు అని అన్నారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా విశ్వసించారన్నారు. ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా పేరుగడించారన్నారు. కార్యక్రమంలో గుంటూరు గోవిందు, కుమ్మరి దస్తగిరి, కంటూ వెంకట రామయ్య, పిక్కిలి శివ, గొల్లపల్లి శివ నాగరాజు, మల్లా వెంకటేశ్వర్లు,నర్రా కష్ణ, ప్రత్తిపాటి హరే కష, వై.శ్రీనివాస్ యాదవ్, ఆలా సుబ్బారావు,షేక్ వెల్లంకి బాబు, చావల వెంకటేశ్వర్లు, పిక్కల రత్తయ్య, పిల్లుట్ల ఆంజనేయులు, షేక్ చిన్న షరీఫ్, క్యాలిబర్ జానీ తదితరులు పాల్గొన్నారు.



పజాశక్తి - చిలకలూరిపేట

చిలకలూరిపేట జ్యోతి రావు పూలే సంఘం ఆధ్వర్యంలో స్థానిక గడియార స్తంభం సెం టర్‌లో సావిత్రి బాయి పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా చిలక లూరిపేట పాత సంతకు ఎదు రుగా బిసి భవన్ కోసం కేటా యించిన ప్రభుత్వ స్థలంలో భవన నిర్మాణానికి త్వరగా శంకు స్థాపన చేయాలని మంత్రి విడదల రజినిని కోరామని, అందుకు ఆమె సానుకూ లంగా స్పందించినట్లు సంఘం అధ్యక్షులు ఉప్పాల భాస్కరరావు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కె.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, బిసి నాయకులు నాయుడు శివకుమార్, జి.నారాయణ రావు, ఉద్యోగ సంఘ నాయకులు పి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

స్థానిక పండరీ పురంలోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగు మహిళల ఆధ్వర్యంలో సావిత్రి బాయి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా మహిళా సాధికారతకు సావిత్రిబాయి కృషి చేశార, యెనలేని సేవలు అందించారన్నారు.



నీరుగారిన నిషేధం !

- నరసరావుపేటలో విచ్చలవిడిగా నిషేధిత ప్లాస్టిక్ వినియోగం
- మురుగు కాల్వలలో సైతం ప్లాస్టిక్ కవర్లు
- దృష్టి సారించని మున్సిపల్ అధికారులు



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావపేటలో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పాలని ప్లాస్టిక్ వినియోగం వలన కలిగే అనర్థాలు వివరిస్తూ ప్లాస్టిక్ రహిత పట్టణం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ దగ్గర నుండి మున్సిపల్ అధికారుల వరకూ మొత్తుకుంటున్నా, ప్రచారాలు చేస్తున్నా వినియోగం మాత్రం తగ్గడం లేదు. ప్లాస్టిక్ నిషేధం పై అధికారులు దృష్టి సారించక పోవడంతో ప్రజలు, వ్యాపారులు విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు. సులభంగా భూమిలో కలిసిపోయేలా ప్రమాణాలకు లోబడి తయారు చేసిన ప్లాస్టిక్ ను మాత్రమే వినియోగించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆచరణ సాధ్యం కావడం లేదు.

ప్రస్తుతం మార్కెట్ కు వెళ్తే ఎవరి చేతిలో చూసినా నిషేధిత ప్లాస్టిక్ కవర్లే. ఇంటి నుంచి సంచి తీసుకెళ్లే వారు చాలా తక్కువ మంది ఉంటున్నారు. దుకాణాల్లో ఏ చిన్న వస్తువు కొన్నా కవర్లో పెట్టి ఇవ్వడం పరిపాటిగా మారింది. దీంతో ప్లాస్టిక్ పెనుభూతం రోజురోజుకూ పెరిగి పర్యావరణానికి విఘాతం కలిగిస్తోంది. వాటిలో ఉపయోగించే రసాయనాలు ప్రజారోగ్యానికి పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోందని నిషేధం విధించినా అమలు చేయడం ఆచరణ సాధ్యం కావడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నరసరావుపేటలో కూరగాయలు, హోటళ్లు, దుకాణాలు, మార్కెట్ కు వెళ్లినా ప్లాస్టిక్ కవర్లు దర్శనమిస్తున్నాయి. వీటిని విచ్చలవిడిగా ఉపయోగించి కాలువలు, రహదారుల పక్కన పడేస్తున్నారు. దీంతో పట్టణంలోని మురుగు కాల్వలలోకి ప్లాస్టిక్ కవర్లు చేరడంతో మురుగునీటి పారుదలకు ఆటంకం ఏర్పడుతోంది. వర్షాలు కురిసినప్పుడు, కాలువలు పొంగిపొర్లుతున్నాయి. రోడ్ల పక్కన ప్లాస్టిక్ కవర్లు పడేయడం వల్ల వాటిని పశువులు, కుక్కలు, పందులు చెల్లాచెదురు చేస్తున్నాయి. గాలి వీచినప్పుడు ప్లాస్టిక్ కవర్లు ఎగిరిపడి ఆ ప్రాంతం అపరిశుభ్రంగా తయారవుతోంది. నరసరావుపేటలో రోజుకు 25 నుండి 30 టన్నుల చెత్త సేకరణ జరుగుతుంటే అందులో 7 నుండి 8 టన్నులు ప్లాస్టిక్ వ్యర్థాలు ఉండడం చూస్తే ప్లాస్టిక్ వినియోగం తీవ్రతను తెలుసుకోవచ్చు. పట్టణంలో ఏ హోటల్‌కి వెళ్లినా భోజన పదార్థాలను కవర్లలోనే ప్యాకింగ్ చేసి ఇస్తున్నారు. వినియోగం అనంతరం వాటిని ఎక్కడ పడితే అక్కడే వేస్తున్నారు. బహిరంగ ప్రదేశాల్లో వాటిని గోవులు, ఇతర మూగ జీవాలు తింటూ వ్యాధుల బారిన పడుతున్నాయి. పురపాలక సంఘం అధికారులు స్పందించి తక్కువ పరిమాణం గల ప్లాస్టిక్ సంచులు వినియోగించకుండా నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ప్లాస్టిక్ నిషేధంపై దృష్టి సారిస్తాం

మున్సిపల్ కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి



నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వినియోగించకుండా కట్టుదిట్టమైన చర్యలు అమలయ్యేలా చూస్తాం. దుకాణదారులతో సమావేశం నిర్వహించడంతో పాటు సచివాలయ ఉద్యోగులతో మాట్లాడి నివారణ చర్యలు చేపడతాం. ప్లాస్టిక్ నిషేధం పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటాం.

రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపితో ఎలా జత కడతారు : సిపిఎం

ప్రజాశక్తి-క్రోసూరు

స్థానిక ఆమంచి కేంద్రంలో సిపిఎం అచ్చంపేట మండల కార్యదర్శి రావెళ్ళ వెంకటేశ్వర్లు అధ్యక్షతన సిపిఎం పెదకూరపాడు ప్రాంతీయ కమిటీ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రవిబాబు మాట్లాడుతూ మన ఆంధ్ర రాష్ట్రానికి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రత్యేక హోదా ఇవ్వలేదని, విభజన హామీలు నెరవేర్చలేదని, ప్రత్యేక హెూదా పాచిపోయిన లడ్డు లాగా అయిపోయిందని విమర్శించిన తెలుగుదేశం, జనసేన పార్టీలు బిజెపితో ఎలా జతకడతాయని అన్నారు. మన రాష్ట్రంలో రాజకీయ పార్టీలు మొత్తం గతంలో ఎన్నడూ లేనివిధంగా బిజెపికి వ్యతిరేకంగా మాట్లాడితే తామేమీ చేయలేము అనే పూర్తిగా సాగిలపడే పద్ధతిలో మాట్లాడు తున్నాయని, ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రజలకు తీరని నష్టమని అన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి బిజెపిని బిజెపికి అంట కాగుతున్న రాజకీయ పార్టీలని ఓడించాలని అన్నారు.ఈ రాష్ట్రంలోని రాజకీయ పార్టీల పద్ధతులను చూస్తే ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా మన మీద బారాలు తప్పడం లేదని, ఒక పక్కన కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ , మరొక పక్కన పెద్ద ఎత్తున అప్పులు చేస్తూ మన ఆదాయ వనరులు బాగా పెరిగాయి అని చెప్పుకుంటున్నప్పటికీ , పెరుగుతున్న అభివద్ధి మొత్తం సరైన పద్ధతిలో పంపిణీ జరగక పోవడం వలన భవిష్యత్తులో మరింత భారాలు పెరిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. సిపిఎం క్రోసూరు మండల కార్యదర్శి తిమ్మిశెట్టి హనుమంతరావు మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం నీటి వనరుల విషయంలో సరైన పద్ధతిలో వ్యవహరించకపోవడం వలన కృష్ణానది అయుకట్టు ప్రాంతం కేంద్రం పరిధిలోకి వెళ్లిపోయిందని, దీంతో సాగర్ ఆయకట్టు కింద పంటలు పండించుకోవటం ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జి.రవిబాబు

ఇలాంటి పరిస్థితుల్లో అధికార ప్రతిపక్షాలు పులి చింతల రిజ ర్వాయర్ నుంచి నీటిని ఎత్తిపోసి పెదకూరపాడు నియోజకవర్గాన్ని సస్య శ్యామలం చేస్తామని మాటలు చెప్పు కుంటూ కాలం వెళ్లదిస్తున్నాయని విమ ర్శించారు. పులిచింతల ఎత్తిపోతల పథకం వెంటనే నిర్మాణం చేపట్టే విధంగా పెద్ద ఎత్తున ప్రజలు రాజకీయ పార్టీల మీద ఒత్తిడి తీసుకొని రావాలని , లేకుంటే ఈ ప్రాంత రైతాంగం ఈ సంవత్సరం లాగానే తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందని అన్నారు.ఇలాంటి సందర్భంలో ఒక ప్రత్యామ్నాయ విధానం కలిగిన రాజకీయాల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని ఏ పార్టీ అధికారంలో ఉన్న పెద్ద ఎత్తున అధికార దుర్వినియోగం జరగడం వలన సామాన్య ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నరని అన్నారు.

సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఆవుల ఆంజనేయులు, ఏపూరి వెంకటేశ్వర్లు, జి. ఎలిశమ్మ, సీనియర్ నాయ కులు ఆతోట బాలయ్య , సిపిఎం క్రోసూరు గ్రామ కార్యదర్శి సిహెచ్ ఏషియ్య, పి. అనూష, గంటెల జాజి మేరీ ఐలం గోపాలకృష్ణ, కె.లక్ష్మయ్య, డి.ఇశ్రాయేలు పాల్గొన్నారు.

ఓపీఎస్‌పై టిడిపి వైఖరిని చెప్పాలి

ప్రజాశక్తి-క్రోసూరు

గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నో రకాలుగా నిరసనలు ధర్నాలు చేస్తూ కనిపించిన రాజకీయ పార్టీలను, రాజకీయ నాయకులను కలిసి అనేక వినతిపత్రాలు ఇచ్చి సి.పి.ఎస్ రద్దుచేసి పాత పెన్షన్‌ని ఆంధ్రప్రదేశ్ ఉద్యోగులకు వర్తింపజేయాలని, ఇప్పటికే ఆరు రాష్ట్రాలలో పాత పెన్షన్ తిరిగి అమలు చేస్తున్న విషయం గుర్తుచేస్తూ ప్రతిపక్ష నాయకులకు విన్నపాలు చేస్తున్నారు. పాత పెన్షన్ పై తమ పార్టీ స్టాండ్ చెప్పాలని, మేనిఫెస్టోలో పెట్టాలని కోరుతూ ఎ.పి.సి.పి.ఎస్.ఇ.ఎ. యూనియన్ పిలుపు మేరకు ఆదివారం నరసరావుపేట నియోజకవర్గం ఎంపి లావు శ్రీకష్ణ దేవరాయలుని అయన పార్టీ ఆఫీసులో కలిశారు. ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమం లో పల్నాడు జిల్లా జనరల్ సెక్రటరీ శ్రీ పోలూరి పిచ్చయ్య, గౌరవ సలహాదారుడు శ్రీ తూమాటి శరత్ కుమార్, నీలం చంద్రం, అయ్యప్పస్వామి పాల్గొన్నారు.


ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలుకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మోడీని గద్దె దించకుంటే రైతు మెడకు ఉరితాడే


కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న రైతు సంఘం నాయకులు, రైతులు

ప్రజాశక్తి - దుగ్గిరాల

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలోని బిజెపిని గద్దె దించకుంటే రైతు మెడలకు నరేంద్ర మోడీ ఉరితాడవుతారని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకర్ అన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈ నెల 14న ఢిల్లీలో జరిగే భారీ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు కరపత్రాలను మండల కేంద్రమైన దుగ్గిరాలలో ఆదివారం ఆవిష్కరించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ రైతులను బిజెపి ప్రభుత్వం తీవ్రంగా మోసం చేసిందని విమర్శించారు. సి2ప్లస్50 ప్రకారం పంటలకు మద్దతు ధర ప్రకటించాలనే స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేస్తామని ఢిల్లీ రైతు పోరాటం సందర్భంగా ఇచ్చిన హామీని అమలు చేయకపోగా పరోక్షంగా మూడు వ్యవసాయ నల్ల చట్టాలను అమలు చేస్తున్నారని విమర్శించారు. మద్దతు ధర లభించక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. రైతులు ఎన్నికల ముందు గుర్తుకొస్తారని, ఎన్నికల అనంతరం రైతులను పట్టించుకునే వారు ఉండరన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు బిగింపును రద్దు చేయాలని, రైతులకు రుణమాఫీ చేయాలని కోరారు. మోడీని గద్దె దించాలని నినాదంతో ప్రతి మండల కేంద్రంలో మార్చి 14వ తేదీన ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం.శివసాంబిరెడ్డి మాట్లాడుతూ దేశంలో 70 శాతం మంది ప్రజలు వ్యవసాయ రంగం మీద ఆధారపడి జీవిస్తున్నారని, అటువంటి వ్యవసాయ రంగాన్ని పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా రోజుకు ముగ్గురు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, గత 20 ఏళ్లలో 10 లక్షల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పజెప్పడానికి మోడీ పూనుకున్నారని మండిపడ్డారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జె.బాలరాజు మాట్లాడుతూ ఈనెల 14న జరిగే ఆందోళనల్లో రైతులు, కౌలురైతులు, వ్యవసాయ కూలీలు అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. కోల్డ్ స్టోరేజీ అగ్ని ప్రమాద బాధిత పసుపు రైతు సంఘం కన్వీనర్ వి.వెంకటరామయ్య మాట్లాడుతూ కొన్ని పంటలకు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటిస్తున్నా అవి అమలు కావడం లేదని, దీంతో రైతులు అప్పుల పాలవుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో వై.బ్రహ్మేశ్వరరావు, ఇ.శ్రీనివాసరావు, సిహెచ్ పోతురాజు, రైతులు ఎన్.చంద్రశేఖర్, ఎల్.శ్రీకాంత్, పి.రవికుమార్, రమేష్ పాల్గొన్నారు.



233 మందికి కేన్సర్ నిర్ధారణ పరీక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సహకారంతో తాడేపల్లి పట్టణంలోని సంజీవని హాస్పటల్‌లో ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ హాస్పిటల్స్ నేతత్వంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు 233 మందికి కేన్సర్ నిర్ధారణ పరీక్షలు చేశారు. శనివారం మహానాడులో, ఆదివారం తాడేపల్లిలో నిర్వహించిన శిబిరాల్లో మొత్తం 489 మందికి పాప్‌స్మెర్, మామోగ్రామ్, అల్ట్రాసౌండ్, ఎక్స్-రే వంటి పరీక్షలు చేశారు. రూ.5 వేలు విలువ చేసే నిర్ధారణ పరీక్షలను ఉచితంగా నిర్వహించి, కేన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించారు. రెండు రోజుల పాటు ఉచితంగా కేన్సర్ శిబిరాలను ఏర్పాటు చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తాడేపల్లి పట్టణ టిడిపి అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు మాట్లాడుతూ నారా లోకేష్ నియోజకవర్గ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఎంతో కషి చేస్తూ అన్ని గ్రామాలు, వార్డులలో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి వైద్యం అందించాలనే లక్ష్యంతో ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య రథం ద్వారా ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. అన్ని మండలాల్లో కేన్సర్ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేన్సర్ వ్యాధి గురించి అవగాహన కల్పించడంలో ఇలాంటి శిబిరాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు శరత్‌కుమార్, సులోచన రాణి, స్వర్ణ కుమారి, సునీల్ పాల్గొన్నారు.

పేదలకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి తెనాలి : పట్టణానికి చెందిన రత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. స్థానిక నాజరుపేట మిషన్ కాంపౌండ్ కు చెందిన సంస్థ బుర్రిపాలెం రోడ్డులోని ప్రార్ధనా మందిరంలో కార్యక్రమం నిర్వహించారు.



అధ్యక్షులు దేవరపల్లి టైటస్, డైరెక్టర్ ప్రసాద కుమారి తెలిపారు. కార్యక్రమంలో దైవసేవకులు గడ్డం ఎలీషా, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

నేడు ఎసిసి కార్మికుల ఆకలి పోరుయాత్ర



వివరాలు చెబుతున్న కార్మికులు

ప్రజాశక్తి-తాడేపల్లి

ఎసిసి సిమెంటు ఫ్యాక్టరీ కార్మికులు సోమవారం ఆకలి పోరుయాత్ర నిర్వహిస్తున్నట్లు యూనియన్ నాయకులు కె.స్టీవెన్, ఎ.కోటేశ్వరరావు, వై.యొహోషవా, డి.గురవారావు, వి.సుర్యప్రకాష్, ఎస్.బెనర్జీ తెలిపారు. ఆదివారం సిమెంటు ఫాక్టరీ యూనియన్ కార్యాలయం వద్ద వారు విలేకరులతో మాట్లాడుతూ ఫ్యాక్టరీ మూతబడి 30 సంవత్సరాలు గడుస్తున్నా అనేక ప్రభుత్వాలు మారినా కార్మికుల సమస్యలు మాత్రం తీరలేదని ఆందోళన వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయలు విలువ గల కంపెనీకి చెందిన భూముల్లో 10 శాతం భూములు అమ్మినా కార్మికులకు నష్టపరిహారం ఇవ్వవచ్చని చెప్పారు. రాజకీయ పార్టీల ముసుగులో బడా పెట్టుబడిదారులు భూములను కాజేయడానికి కుట్ర పన్నారని విమర్శించారు. అందులో భాగంగానే న్యాయ వ్యవస్థలో ఉన్న లొసుగులను అడ్డ పెట్టుకుని కార్మికులకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. హైకోర్టు ఎసిసి భూములను రెవెన్యూ రికవరీ ద్వారా కార్మికులకు బకాయిలు చెల్లించాలని ఆర్డర్ ఇచ్చినా అమలు చేయలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. కోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలని కోరుతూ సోమవారం ఉదయం తొమ్మిది గంటలకు యూనియన్ కార్యాలయం నుండి ఎంఆర్ఒ కార్యాలయం వరకు ఆకలి పోరుయాత్ర నిర్వహిస్తున్నట్లు చెప్పారు. యాజమాన్యానికి లాభాలు చేకూర్చిన కార్మికులకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని వివిధ వర్గాల ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు ముందుకు రావాలని కోరారు.


వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ ప్రభావతి

సుందరయ్య నగర్‌లో ఉచిత వైద్యశిబిరం


పరీక్షలు చేస్తున్న డాక్టర్ రత్నబాబు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక 41వ వార్డులోని సుందరయ్య నగర్ ప్రొఫెసర్ ఎం.వి.ఎస్ కోటేశ్వరరావు మెమోరియల్ పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో ఆదివారం మన అమెరికన్ తెలుగు అసోసియేషన్ (మాటా), ఇన్నర్ వీల్ క్లబ్ గుంటూరు సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల రిటైర్డ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్.ప్రభావతి ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు 200 మందికి షుగర్, బిపి, ఎముకలు, కీళ్లు, చర్మవ్యాధులు, గైనిక్ సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. గైనకాలజిస్ట్ డాక్టర్ ఎన్ ప్రభావతి, జిజిహెచ్ రిటైర్డ్ డెర్మటాలజీ ప్రొఫెసర్, ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యురాలు డాక్టర్ తీగల నాగేశ్వరమ్మ, సీనియర్ ఆర్థోపెడిషియన్ డాక్టర్ కె.రత్నబాబు, ఎమ్‌డి జనరల్ డాక్టర్ కీర్తి కిషోర్ హాజరై ప్రజలకు వైద్య పరీక్షలు చేశారు. స్కూల్ అడ్మినిస్ట్రేటర్ ఎల్ఎస్ భారవి అధ్యక్షతన జరిగిన సభలో వైద్యులకు, మాటా, ఇన్నర్ వీల్ సభ్యులకు సత్కారం చేశారు. మాటా తరపున శ్రీధర్ పెండ్యాల, దినేష్ దొండపాటి, జంపని వెంకటేశ్వర్లు, ఇన్నర్ వీల్ సెక్రటరీ చెన్నుపాటి సత్యశ్రీ, ప్రెసిడెంట్ సాయిగీత దాసరి, జి.జయశ్రీ, వనలక్ష్మి, స్కూల్ ప్రిన్సిపల్ తాండవ కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ దివ్య పాల్గొన్నారు.

సెక్యూరిటీ గార్డులకు పెండింగ్ జీతాలివ్వాలి

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అమరావతి రోడ్డులోని ఐడి హాస్పిటల్ వద్ద ఉన్న లక్ష్య కాలేజీలో సునీత సెక్యూరిటీ సర్వీస్ ద్వారా విధులు నిర్వహిస్తున్న వారికి గత డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి నెలల నుండి జీతాలు ఇవ్వాలని సిఐటియు తూర్పు కమిటీ ప్రధాన కార్యదర్శి, సెక్యూరిటీగార్డ్ యూనియన్ నగర గౌరవ అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, ఎ.నికల్సన్ ఆదివారం ప్రకటనలో కోరారు. జీతాలు ఇవ్వకుండానే లక్ష్య కాలేజీ యాజమాన్యం వారిని ఆక్స్‌ఫర్డ్ కాలేజీకి అప్పజెప్పిందని పేర్కొన్నారు. కాలేజీ యాజమాన్యాన్ని ఫోన్ ద్వారా సంప్రదిస్తుంటే కనీసం ఫోన్ కూడాలిఫ్ట్ చేయట్లేదని, ఆక్స్‌ఫర్డ్ కాలేజీ వారిని సంప్రదించగా పాత బకాయిలతో మాకు సంబంధం లేదని చెప్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా లక్ష్య కాలేజీ యాజమాన్యం స్పందించి సెక్యూరిటీ వారికి అదేవిధంగా వంట వారికి ఇవ్వాల్సిన బకాయిలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

నేడు ఎస్‌బిఐ ఎదుట సిపిఎం ధర్నా

ప్రజాశక్తి-తాడేపల్లి

ఎన్నికల బాండ్ల విషయంలో సుప్రీం తీర్పును గౌరవించకుండా ఎస్‌బిఐ మరింత గడువు కోరడాన్ని నిరసిస్తూ సోమవారం ఉదయం పది గంటలకు తాడేపల్లి బైపాస్‌రోడ్డులో ఉన్న ఎస్‌బిఐ ముందు ధర్నా చేస్తామని సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు తెలిపారు. రాజకీయ పార్టీలకు ఎన్నికల బాండ్ల ద్వారా తమ ప్రయోజనాలు నెరవేర్చుకోవడానికి పెద్దఎత్తున నిధులు అందజేస్తున్నట్లు చెప్పారు. నిధుల అందజేతలో పారదర్శకతలేదని, అందువల్ల ఇది సరైన నిర్ణయం కాదని సిపిఎం భావిస్తున్నట్లు తెలిపారు. ఎలక్ట్రో బాండ్ల ద్వారా వస్తున్న నిధులను తిరస్కరించిన పార్టీ దేశంలో సిపిఎం ఒక్కటేనని స్పష్టం చేశారు.



విజయశ్రీ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం

ప్రజాశక్తి-గుంటూరు

పాలింకి మాణిక్యం, రాముడు జ్ఞాపకార్థం ఆయన మనువడు డాక్టర్ మాణిక్య ప్రసన్నకుమార్ విజయశ్రీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం పశ్చిమగోదావరి జిల్లా మత్స్యపురి గ్రామంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. షుగర్, బిపి, థైరాయిడ్, జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్, అర్థోపెడిక్, గైనకాలజీ, కార్డియాలజీ తదితర సమస్యలకు వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. వైద్యశిబిరంలో సుమారు 450 మందికిపైగా ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు డాక్టర్ ప్రసన్నకుమార్ తెలిపారు.

రేపు జెఎంజె కళాశాలలో జాబ్‌మేళా

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక జెఎంజె మహిళా కళాశాలలో మంగళవారం మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ షైనీ ఆదివారం తెలిపారు. ఐసిఐసిఐ బ్యాంక్ నిర్వహించే జాబ్ మేళాకు బిఎ, బీకాం, బీఎస్సీ, బిసిఎ, బిబిఎం పూర్తి చేసిన వారు, ప్రస్తుతం ఫైనల్ ఇయర్ చదువుతున్న వారు కూడా అర్హులేనన్నారు. ఎంపికైన వారికి రూ.2.60 లక్షల నుంచి రూ.3 లక్షల వార్షిక వేతనంతో నియామకాలు ఉంటాయన్నారు. ఎంపికైన వారు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్నవారు ఆధార్, పాస్పోర్ట్ సైజ్ ఫొటోలు, విద్యార్హత ధ్రువీకరణలతో ఉదయం 9.30 గంటలకు కళాశాల సెమినార్ హాల్లో హాజరు కావాలన్నారు.

అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు

ప్రజాశక్తి -సత్తెనపల్లి రూరల్

నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఐద్వా పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి రజని అన్నారు.సత్తెనపల్లి మండలం రెంటపాళ్ళ గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ఐద్వా జెండాను మహిళా సంఘం నాయకురాలు జె.వెంకాయమ్మ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రజనీ మాట్లాడుతూ ఆరోజుల్లోనే మహిళలు వేతనాల కోసం ఆరోగ్యలు మెరుగుదల కోసం 14 పని గంటల నుండి 8 గంటల పని విధానాన్ని పోరాడి సాధించుకున్నారని అన్నారు. మహిళా సంఘం పోరాట ఫలితంగా ఎన్ టి రామారావు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆడపిల్లలకి ఆస్తి హాక్కు చట్టం ప్రతి ఇంటికి మరుగుదొడ్లు కట్టించారని.వివరించారు. ఐద్యా నాయకురాలు గద్దె ఉమశ్రీ ప్రసంగించారు .ఈ కార్యక్రమంలో జె అనూష డి సుజాత మేరమ్మ అమూల్య ఎస్ ఎఫ్ ఐ పాల్గొన్నారు.



సత్తెనపల్లి మండలం రెంటపాళ్ళ లో ఐద్వా జెండా ఆవిష్కరిస్తున్న చిత్రం


అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

వనికుంటలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-ఈపూరు

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదని అందరివారని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని వనికుంట గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని శనివారం రాత్రి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ఆశయ సాధనకు బిఆర్ అంబేద్కర్ ఎంతో కృషి చేశారన్నారు. కాలనీవాసులు కమిటీగా ఏర్పడి బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం వారి ఐక్యతకు నిదర్శనం అన్నారు. అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని యువత ఆదర్శంగా ముందుకు సాగాలన్నారు. కార్య క్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు అన్నవరపు కిషోర్, మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం వెంక ట్రావు, వైసీపీ మండల కన్వీనర్ కోపెల దేవరాజ్,శాఖమూరి బుచ్చయ్య, కమిటీ సభ్యులు కె నాగరాజు,కె చెన్నయ్య, ఎం రమేష్, నాసరయ్య, ముసలయ్య పాల్గొన్నారు.



గ్రామాల్లో పోలీసుల కవాతు

ప్రజాశక్తి-విజయపురిసౌత్

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మాచర్ల రూరల్ సీఐ కె.సురేష్,విజయపురిసౌత్ ఎస్సై కె.వెంకట కొండారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని విజయపురిసౌత్,చింతల తండా గ్రామాల్లో కేంద్ర బలగాలతో కలిసి ఆదివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రధాన రహదారి వెంట పోలీసు అధికారులు,సాయుధ పోలీసు సిబ్బంది కవాతు నిర్వహించారు.అనంతరం సిఐ కె. సురేష్ మాట్లా డుతూ ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా విని యోగించుకోవడం కోసం కవాతు నిర్వహించినట్లు తెలిపారు.



నిత్యావసరరాలు వితరణ

ప్రజాశక్తి - వినుకొండ

ప్రతి నెలా ఆర్థికము గా వెనుక బడిన బ్రాహ్మణ కుటుంబాలకు వినుకొండ బ్రాహ్మణ సేవా సమితి ఆదుకొనే దిశలో భాగంగా ఆదివారం జి.వి. మాధవరావు ఆఫీస్‌లో ఆరు కుటుంబాలకు నిత్యావసర వస్తువులు అందజేశారు. బియ్యం,నూతన వస్త్ర ములు ఆయా కుటుంబాలకు అందజేశారు. ఈ నెల దాతలుగా చింతల చెర్వు రాఘవేంద్ర రావు, బొగ్గరం మార్కండేయ శర్మ, శేషమ్మ, మాదిరాజు నాగేశ్వరరావు ఉన్నారు. తన భర్త దుర్గా ప్రసాద్ జ్ఞాపకార్థం భార్య గాదె రాధిక పదిహేనుమందికి చీరలు ఇచ్చారు.

'తంగిరాల డ్యాం పేరుతో రైతులకు ఎమ్మెల్యే మోసం'

ప్రజాశక్తి-వినుకొండ

తంగిరాల డాం పూర్తిచేసి వినకొండ, నూజెండ్ల మండలాల్లో గ్రామాలకు సాగు త్రాగునీరు అందిస్తామని వాగ్దానం చేసిన మాట తప్పిన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడును గ్రామ పొలిమేరలోకి కూడా రానివ్వకుండా నిలిపియాలని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మోసపూరిత వాగ్దానాలను ఎండగట్టి ఆయన నిజస్వరూపాన్ని ప్రజలకు కళ్ళకు కట్టినట్టుగా చూపేందుకు ఆదివారం తంగిరాళ్ల గుండ్లకమ్మ స్పాట్‌ను రైతులు, ఆయా గ్రామాల ప్రజలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జీవి మాట్లాడుతూ 2019 ఎన్నికలకు ముందు బ్రహ్మనాయుడు తాము అధికారంలోకి రాగానే తంగిరాల డ్యాం నిర్మించి నూజెండ్ల మండలం లోని నాగిరెడ్డిపల్లి, ముత్యంజయపురం ,తంగిరాళ్ల , లింగంపల్లి, చింతలచెరువు, వినుకొండ మం డలం నీల గంగవరం, కొప్పుకొండ, దొండపాడు, నడిగడ్డ, శివాపురం, చీకటి గల పాలెం, రామిరెడ్డి పాలెం, పార్వతీపురం గుండ్లకమ్మ నది పరివాహక ప్రాంతంలో ని గ్రామాల్లో చివరి భూములు ఆయకట్టుకు సాగునీరు, శాశ్వతంగా తాగునీరు సమస్యను పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చారని అన్నారు. ఎగువలో ఫ్యాక్టరీలు ఉన్నాయని, డ్యాం నిర్మిస్తే ఫ్యాక్టరీలు గ్రామాలు మునిగిపోతాయని చెబుతున్న ఆయనకు నాడు ఆ ఫ్యాక్టరీలు, గ్రామాలు కనపడలేదా అని ప్రశ్నించారు.ఎమ్మెల్యే కట్టుకథలు చెప్పి మోసం చేశాడని ఆయా గ్రామాల రైతులకు ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నూజెండ్ల మండలం కొండలరాయుని పాలెం, ములకలూరు, ఖమ్మంపాడులో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు వస్తే పనులు చేయటం చేతగాని అసమర్థుడు బ్రహ్మనాయుడు అని విమర్శించారు. తాము అధికారంలోకి రాగానే వినుకొండ నియోజకవర్గంలో తాగుసాగు నీటి సమస్యను పరిష్కరించేందుకు మొదటిగా వరికపూడిశెల, గుండ్లకమ్మ నది పరివాహక ప్రాంతాల్లో చెక్ ద్యాంలు, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు, పల్నాడు వాటర్ గ్రిడ్, పట్టణ శాశ్వత త్రాగునీటి పథకాలు పూర్తి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో డి ఎల్ డి ఏ చైర్మన్ లగడపాటి వెంకటరావు,మండల పార్టీ ప్రెసిడెంట్ మీసాల మురళీకృష్ణ యాదవ్, బచ్చు అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


తంగిరాల గుండ్లకమ్మ స్పాట్‌ను రైతులు, ఆయా గ్రామాల ప్రజలతో కలిసి సందర్శించిన జివి ఆంజనేయులు

రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమి

రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబు నాయుడు ఎన్డీఏ కూటమిలో చేరటం పట్ల రాష్ట్ర ప్రజలు హర్షిస్తున్నారని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు ,మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఆదివారం తన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో జీవి మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రన్న పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.



చిలకలూరిపేటలో అస్తవ్యస్తంగా చెత్త

ప్రజాశక్తి - చిలకలూరిపేట

చెత్త నిర్వహణ అస్తవ్యస్తంగా సాగుతోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు మండిపడ్డారు. పట్టణంలో బహిరంగ ప్రదేశా ల్లో ఎక్కడ చూసినా చెత్త కుప్పలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, మురుగు,పిచ్చి మొ క్కలతో నిండిన మురుగు కాల్వలు దర్శనమిస్తున్నాయని విమర్శించారుపారిశుద్ధ్య కార్మికులకు జీతాలు పెంచక పోవడంతో చాలాచోట్ల చెత్త సేకరణ నిలిచి పోయిందన్నారు. ఆదివారం స్థానిక 11వ వార్డులో ప్రచా రానికి వెళ్లిన ఆయన రహదారి పక్కనే పేరుకు పోయిన చెత్తకుప్ప వద్ద ఆగి తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులతో కలిసి సెల్ఫీ దిగారు. చెత్తకుప్పలు పేరుకుపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడు తున్నట్లు స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పుల్లారావు మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్యం, మౌలిక వసతులు అధ్వానంగా ఉన్నాయన్నారు. చెత్తను సేకరించి పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం, పర్యవేక్షణ లేకపోవడంతో ప్రజలు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చర్య లు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై లేదా అని ప్రశ్నించారు. ఖాళీ స్థలాలు, రహదారుల పక్కన వ్యర్థాలను కూడా తరలించలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. పట్టణంలో ఎక్కడైనా పారిశుద్ధ్యం సమస్య ఉంటే గుర్తించి మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు.



అరెస్టుకు నిరసనగా రిలే దీక్ష

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రా ష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారా వు కుమారుడు శరత్ అరెస్టుకు నిర సనగాలో భాగంగా ఆ పార్టీ నేతల ఆదివారం తెలుగు మహిళల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణలో వారంతా దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ శరత్‌ను అక్రమ నిర్బంధం నుంచి విడుదల చేయాల ని డిమాండ్ చేస్తూ ఈ దీక్ష చేస్తున్నట్లు తెలుగు మహిళలు తెలిపారు. తక్షణమే శరత్‌ను భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకు సంబంధం లేని వ్యక్తిని అక్రమంగా అరెస్టు చేయడం సబబు కాదన్నారు. తెలుగు మహిళలు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో దీక్షలో కూర్చున్నారు.

జయపురంలో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-వినుకొండ

మండలంలోని జయపురం గ్రామంలో బాబు ష్యూరిటి భవిష్యత్ గ్యారెంటీ క్యాలెండర్లను జనసేన ,టిడిపి పార్టీల ఆధ్వర్యంలో ఆదివారం గడపగడపకు పంపిణీ చేశారు. టిడిపి జనసేన అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలను వివరించినట్లు గుం టూరు జిల్లా జనసేన పార్టీ లీగల్ సెల్‌ప్రధాన కార్యదర్శి నక్క రమణారావు చెప్పారు.

ప్రజలను స్వగ్రామాలకు తరలించిన కన్నా

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సిద్ధం సభకు ఆర్టీసీ బస్సులు తరలివెళ్లగా గ్రామాలకు వెళ్లేందుకు జనం పడుతున్న అవస్థలు తెలుసుకున్న టిడిపి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణసొంత డబ్బుతో కార్లు, ఆటోల్లో జనాలను గ్రామాలకు తరలించారు . తాలూకా సెంటర్లో బస్సులు కోసం వేచి ఉన్న ప్రయాణికుల సమస్యలను తెలుసుకున్నారు. తక్కు వగా ఉన్న బస్సులను వైసీపీ సభలకు పంపడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు.


అభినందిస్తున్న శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్మన్ లీలావతి

స్నేహ సంగీత నాట్య అకాడమీ విద్యార్థినులకు సత్కారం

ప్రజాశక్తి-వినుకొండ

పట్టణంలో స్నేహ సంగీత నాట్య అకాడమీ ప్రిన్సిపాల్ పి. ప్రతిమ సునీల్ ఆధ్వర్యంలో విదేశాలలో మలేషియా, శ్రీలంక, దుబాయ్ లలో నాట్య ప్రదర్శన చేసి పురస్కారాలు అందుకున్నటువంటి పోలూరి మోక్ష శ్రీ లాస్య, కారుపల్లి హర్షినిలను శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి ఆదివారం అభినందించారు. ప్రిన్సిపాల్ కూడా శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మానవ సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు పి వి సురేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిమ సునీల్ మాట్లాడుతూ పిల్లల పేరెంట్స్ సహకారంతో వినుకొండలో బ్రాంచి అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. లీలావతి మాట్లాడుతూ ఎంతో అనుభవంతో ప్రిన్సిపాల్ ఇక్కడి పిల్లలను నాట్యంతో పాటు క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అందిస్తున్నందుకు శివశక్తి ఫౌండేషన్ తరపున మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు చెప్పారు. అనంతరం పివి సురేష్ బాబు మాట్లాడారు.

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళులు





ప్రజాశక్తి - పెదనందిపాడు

దేశంలో బాలికా విద్యకు బీజం వేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే అని ఉపాధ్యాయులు జి.మోహనరావు అన్నారు. సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతి సందర్భంగా ఆదివారం స్థానిక శాఖా గ్రంథాలయంలో సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి గ్రంథాలయ నిర్వాహకురాలు పి.సుభాషిణితో కలిసి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళల హక్కులే మానవ హక్కులని నినదించి, మహిళల విద్యాభివృద్ధి, హక్కుల కోసం నిరంతరం పోరాడిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి 1848లో మొట్టమొదటి బాలికల పాఠశాలను పూణేలో స్థాపించి, కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా శూద్రులు, అస్పృశ్యులు, మహిళల సకల హక్కుల కోసం పోరాడిన భారతీయ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని అని అన్నారు. ఆమె జీవితాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టి.రాజబాబు, ఎస్.సునీల్, జి.మంజుల, శివయ్య, రామారావు, ఆనందరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తెనాలి

మహిళల్లో చైతన్యానికి, వారిలో విద్యావ్యాప్తికి సావిత్రి బాయి పూలే నాంది పలికారని ఏపీ నవచైతన్య బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.గంగా యాదవ్ అన్నారు. స్థానిక మార్కెట్ కాంప్లెక్స్‌లోని కార్యాలయంలో సావిత్రి బాయి పూలే వర్ధంతి నిర్వహించారు. టి.అశోక్ యాదవ్, ఎం.రఘురామయ్య, ఎలమంద, కె.రవి, శ్రీను, కె.సాంబ శివరావు, కె.వేణువర్ధన్, కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-గుంటూరు

అగ్రకులాధిపత్య, మనువాద, పితృస్వామ్య, భావజాలానికి వ్యతిరేకంగా పోరాడటమే సావిత్రిబాయి పూలేకు ఇచ్చే ఘనమైన నివాళి అని కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణ అన్నారు. సమితి ఆధ్వర్యంలో స్థానిక బ్రాడీపేటలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో ఆదివారం సావిత్రిబాయి పూలే 127 వ వర్ధంతి పురస్కరించుకొని రాష్ట్రస్థాయి మహిళా చైతన్య సదస్సు నిర్వహించారు. కావలి జయమ్మ అధ్యక్షతన 'మహిళలు - మనస్మృతి' అంశంపై జరిగిన సదస్సులో మానవ వికాస వేదిక జాతీయ అధ్యక్షులు బి.సాంబశివరావు మాట్లాడుతూ మనస్మృతి ద్వారా దేశంలో పీడిత కులాల ప్రజలను ముఖ్యంగా మహిళలను చదువుకు, సంపదకు, ఆస్తికి, ఆయుధానికి, దూరంగా పెట్టిన బ్రాహ్మణవాద భావజాలానికి వ్యతిరేకంగా నిత్యం అన్యాయానికి, అణిచివేతకు గురువుతున్న అంటరాని మహిళల చైతన్యానికి విద్య ఎంతో అవసరం అన్నారు. రెండవ అంశంగా దుడ్డు కుసుమకుమారి అధ్యక్షతన 'సామాజిక ఉద్యమాలు - శ్రామిక మహిళల పాత్ర' అంశంపై విరసం రాష్ట్ర నాయకులు సిఎస్ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ జ్యోతిరావు, సావిత్రిబాయి పూలేల ప్రేరణతో శ్రామిక మహిళలు తమ హక్కుల కోసం ప్రాణాలకు తెగించి ముందుండి నాయకత్వం వహిస్తూ వీరోచితంగా పోరాడుతున్నారని కొనియాడారు. కార్యక్రమంలో కెఎన్‌పిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.వెంకటరావు, కోశాధికారి కె.బాలయ్య, నాయకులు శ్రీరాములు, సుబ్బారాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు.



ప్రజాశక్తి - మంగళగిరి

సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా మంగళగిరి నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఆదివారం నివాళు లర్పించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలేశారు. సావిత్రిబాయి పూలే వేసిన విద్య పునాదులే నేటి స్త్రీ స్వేచ్ఛకు ప్రధాన కారణమన్నారు. కులమతాల పేరుతో తరతరాలుగా అణచివేతకు గురైన నిమ్న జాతి ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన పోరాటంలో పాలు పంచుకున్నారని చెప్పారు. మహిళల సాధికారతకు నిలువెత్తు రూపమని కొనియాడారు. నాయకులు ఎ.నాగబాబు, జి.దుర్గారావు, రియాజ్, అబ్దుల్ మజీద్, పి.తిరుపతయ్య, కె.మురళీరాజు పాల్గొన్నారు.



పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రపరుస్తున్న విద్యార్థినులు

కెవిపి కాలనీలో మహిళా కాలేజీ ఎన్ఎస్ఎస్ విద్యార్థినుల ప్రత్యేక శిబిరం

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు ప్రభుత్వ మహిళా కళాశాల, జాతీయ సేవా విభాగం యూనిట్ -1 ప్రత్యేక శిబిరం రెండవ రోజులో భాగంగా కేవీపీ కాలనీ మున్సిపాల్ ప్రాథమికోన్నత పాఠశాల వద్ద స్వచ్ఛ భారత్ కార్యక్రమన్ని ఆదివారం నిర్వహించారు. పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. ప్రాంగణంలోని ఆకులను కంపోస్ట్ పిట్‌లలో వేసి ప్లాస్టిక్ వంటి విచ్ఛిన్నం కానీ చెత్తను ప్రాంగణం నుండి తొలగించి పరిసరాలను పరిశుభ్రపరిచారు. శిబిరాన్ని ఎన్ఎస్ఎస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ జె.వి.సుధీర్‌కుమార్ సందర్శించి విద్యార్థినులు చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. సమాజాభివృద్ధిలో జాతీయ సేవా పథకం యొక్క ప్రాముఖ్యత, దానికి వాలంటీర్లు చేయాల్సిన కృషిని వివరించారు. ఎన్ఎస్ఎస్ నిర్వహణ అధికారి ఎం.సంతోష్‌కుమారి, యూనిట్ సభ్యులు శ్రావణిపద్మజ పాల్గొన్నారు.

ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

రామనాథం చినకోటయ్య, శివపార్వతమ్మ వృద్ధుల సేవా ఆశ్రమము అధ్యక్షులు ఆర్.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం 106వ కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 50 మందికి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే కె.కమల, వైసిపి మంగళగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎం.లావణ్య పాల్గొన్నారు.

రైతుల కన్నీటి దర్పణం 'మట్టి బండి' పుస్తకం

ప్రజాశక్తి-గుంటూరు

ప్రకృతి అనుకూలించక, నకిలీ విత్తనాలు, పురుగుమందులు, గిట్టుబాటు ధరల్లేక అన్ని రకాలుగా దోపిడీకి గురవుతున్న రైతు వ్యథల కథల కన్నీటి దర్పణం 'మట్టి బండి' పుస్తకమని ప్రముఖ విద్యా సాహితీవేత్త డాక్టర్ నలేశ్వరం శంకరం అన్నారు. ఆదివారం స్థానిక బృందావన్ గార్డెన్స్ వెంకటేశ్వరస్వామి దేవస్థాన ప్రాంగణంలోని శ్రీపద్మావతి కళ్యాణ మండపంపై ప్రముఖ సాహిత్య వేత్త డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ మూడవ ముద్రణ 'మట్టి బండి' పుస్తకం ఆవిష్కరణ సభ నిర్వహించారు. పుస్తకాన్ని గుళ్లపల్లి సుబ్బారావు ఆవిష్కరించగా సభకు డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు అధ్యక్షత వహించారు. పుస్తకాన్ని



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నలేశ్వరం శంకరం తదితరులు

అరసం జాతీయ కార్యదర్శి వల్లూరి శివప్రసాద్, అమరావతి సాహిత్య మిత్రులు కన్వీనర్ పింగళి భాగ్యలక్ష్మి, డాక్టర్ జక్కంపూడి సీతారామారావు సమీక్షించారు. కార్యక్రమంలో చిట్టినేని కోటేశ్వరరావు, ఆలయ కమిటీ అధ్యక్షులు చిటిపోతు మస్తానయ్య, ఏనుగు సుబ్రహ్మణ్యంనాయుడు పాల్గొన్నారు.

వృద్ధాప్యంలో కంటి వ్యాధులపట్ల అవగాహన కలిగుండాలి

ప్రజాశక్తి-గుంటూరు

వృద్ధాప్యంలో కంటి వ్యాధుల గురించి అవగాహన కలిగి ఉండాలని, రక్తపోటు, మధుమేహం వంటివి కంటిని, కంటి నరాన్ని దెబ్బతీస్తాయని, కంటిలోపలి రక్తనాళాలు చిట్లే పరిస్థితికి దారితీస్తాయని ప్రముఖ నేత్రవైద్యులు డాక్టర్ ఎ.ఎ.వి.రామలింగారెడ్డి అన్నారు. అవగాహన సంస్థ ఆదివారం స్థానిక అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ఆరోగ్య సభలో డాక్టర్ రామలింగారెడ్డి మాట్లాడుతూ వృద్ధాప్యం దగ్గర పడుతున్నకొద్దీ చత్వారం వస్తుందని, కళ్లద్దాలు వాడటంతో ఈ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. కంటిలో తేలియాడే మచ్చలు చూపుకి అడ్డంపడి చికాకు కలిగిస్తాయని చెప్పారు. అయితే అకస్మాత్తుగా లైట్ ప్లాషెస్ ఏర్పడితే మాత్రం డాక్టర్‌ను సంప్రదించాలన్నారు. వృద్ధులు డ్రై ఐస్ సమస్య పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఐడ్రాప్స్ నిరంతరం వాడాల్సి ఉంటుదన్నారు. ఎండలో తిరగాల్సి వచ్చినా కూలింగ్ గ్లాసులు వాడాలన్నారు. శుక్లాలు ఉన్నప్పుడు



మాట్లాడుతున్న డాక్టర్ రామలింగారెడ్డి

ఆపరేషన్ ఒక్కటే మార్గం అన్నారు. రెటినా డిజార్డర్స్, కంటి కలక, ఐలిడ్ సమస్యలకు అధునాతన చికిత్స అందుబాటులోకి వచ్చిందన్నారు. ధూమపానం, ఇతర పొగాకు పదార్థాలు వాడకం వల్ల కంటి నరాన్ని దెబ్బతీస్తాయని చెప్పారు. ఎండలో తిరిగే వాళ్లకు కూడా శుక్లాలు ఏర్పడటం ఎక్కువన్నారు. కంటికి అమర్చే లెన్స్, శుక్లాల ఆపరేషన్ల రకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామలింగారెడ్డిని అవగాహన సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో అంజిరెడ్డి, సాయిరాం పాల్గొన్నారు.

స్వర్ణకారుల సమస్యలపై నేడు నిరాహార దీక్ష

ప్రజాశక్తి - మంగళగిరి

వైసిపి ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ఇటీవల జరిగిన కార్యక్రమంలో స్వర్ణకారుల సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ హామీలను నెరవేర్చాలని కోరుతూ జిల్లా స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు పారేపల్లి మహేష్ సోమవారం నుండి మంగళగిరి పట్టణంలోని షరాఫ్ బజార్లో నిరాహార దీక్ష చేపడుతున్నట్లు ఆదివారం ప్రకటించారు. స్వర్ణకారుల అభ్యున్నతి కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు రెండ్రోజుల్లో సిఎం జీవోను ఇస్తారని చెప్పినా ఇవ్వలేదని విమర్శించారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారు మంగళ సూత్రాల విక్రయం పేరిట స్వర్ణకారులకు పని లేకుండా చేస్తున్నారని అన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం నిరాహార దీక్ష చేస్తానని పేర్కొన్నారు.



50 మందికి కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - మంగళగిరి

జిల్లా ప్రజా ఆరోగ్య పరిరక్షణ సమితి, శంకర్ కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మంగళగిరి మార్కెట్ యార్డు ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది. శిబిరాన్ని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు డాక్టర్ రాంప్రసాద్ ప్రారంభించి మాట్లాడారు. శరీరంలో ప్రధానమైన కళ్లు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండడానికి జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. అనంతరం 50 మందికి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ అవసరమైన వారిని గుర్తించారు. కార్యక్రమంలో జిల్లా ప్రజారోగ్య పరిరక్షణ సమితి అధ్యక్షులు ఎం.నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి జె.అజయ్‌కుమార్, స్థానిక నాయకులు చిన్ని తిరుపతయ్య, పి.నాగేశ్వరరావు, జె.జాన్‌బాబు, బి.మోహన్‌రావు పాల్గొన్నారు.



చేనేతలందరూ మద్దత్వివ్వండి : ఎమ్మెల్సీ

ప్రజాశక్తి - మంగళగిరి

వైసిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా చేనేతలకు చెందిన మహిళకు అవకాశం ఇచ్చారని, చేనేత వస్త్ర ఉత్పత్తిదారులంతా మద్దతివ్వాలని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు కోరారు. ఆదివారం మిద్దె సెంటర్లోని అంకమాస్ ప్లాజాలో చేనేత వస్త్ర ఉత్పత్తిదారుల సమావేశంలో ఆయనతోపాటుఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ చేనేత పరిశ్రమ అభివృద్ధి కోసం జగన్మోహన్‌రెడ్డి అనేక కార్యక్రమాలను మంగళగిరి నియోజకవర్గంలో చేపట్టారని అన్నారు. చేనేత వర్గానికి చెందిన నేతను అసెంబ్లీకి ఎన్నుకోవాలని కోరారు. సమావేశంలో కె.శివనాగేంద్రరావు, ఎం.మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

గాలిగోపురం సెంటర్లో అన్నదానం

మహాశివరాత్రి సందర్భంగా శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం గాలిగోపురం సెంటర్లో భారీ అన్నదానం చేశారు. కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ట్రస్ట్ ప్రతినిధులు వి.మంగారావు, ఎం.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కార్పొరేట్ రాజకీయాలతో విలువల పతనం : ఎమ్మెల్సీ కెఎస్

ప్రజాశక్తి-గుంటూరు



దేశంలో 1952లో జరిగిన తొలి సాధారణ ఎన్నికల అనంతరం మన పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ హుందాగా నడిచిందని, విలువల ఆధారంగా రాజకీయాలు ఉండేవని, కానీ 1990 తర్వాత బడా వ్యాపారస్తుల ప్రవేశంతో మన రాజకీయ వ్యవస్థలో ధన ప్రభావం తీవ్రమైందని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. 'కార్పొరేట్ రాజకీయాలు – రాజకీయ విలువలు' అనే అంశంపై స్థానిక బ్రాడీపేటలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో ఆదివారం స్టడీ సర్కిల్ మధ్య తరగతి ఉద్యోగ సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ వి.వి.కె.సురేష్ అధ్యక్షతన జరిగింది. లక్ష్మణరావు మాట్లాడుతూ చట్టసభల గౌరవ, ప్రతిష్టలు క్రమంగా దిగజారుతున్నాయని, సవివర చర్చలు జరపకుండానే ఏకపక్షంగా చట్టాలు చేస్తున్నారన్నారు. పండిట్ నెహ్రూ, హీరేన్ ముఖర్జీ, రామ్‌మనోహర్ లోహియా, పుచ్చలపల్లి సుందరయ్య వంటి రాజకీయ ఉద్దండులు పార్లమెంటు సమావేశాలకు క్రమం తప్పకుండా హాజరవుతూ ప్రజాస్వామ్య సంప్రదాయాలను, విలువలను పాటించేవారని చెప్పారు. మత, కుల, ధన ప్రభావ ఫలితంగా ప్రస్తుత రాజకీయరంగం పూర్తిగా కలుషితమై పోయిందని, పార్టీ ఫిరాయింపులకు అడ్డుగోడల్లేవని, ప్రధాన రాజకీయ పార్టీల్లో అంకిత భావంతో కష్టపడి పనిచేస్తున్న అనేక మంది నాయకులకు, కార్యకర్తలకు ఏమాత్రమూ గుర్తింపు ఉండట్లేదని అన్నారు. డబ్బు సంచులతో అకస్మాత్తుగా దిగుతున్నవారు, ఫిరాయింపుదారులు అత్యంత సులువుగా టికెట్లు దక్కించుకుంటున్నారని అన్నారు. రాజకీయాల్లో చేరి ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన కలిగిన సామాన్యులకు, మేధావులకు తలుపులు మూసుకు పోయాయని తెలిపారు. ప్రజల చైతన్యమే ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడాలని, దామాషా ఎన్నికల విధానం సరైన పరిష్కారం, రాజకీయ పార్టీలు అంతర్గత ప్రజాస్వామ్యం, నిబంధనలు పాటించేలా రాజ్యాంగ సవరణ కూడ తక్షణ అవసరమని చెప్పారు. ఆలిండియా లాయర్స్ యూనియన్ జాతీయ కార్యదర్శి నర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల బాండ్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సహేతుకమని, ప్రజాసేవే లక్ష్యంగా ఉండాల్సిన మన రాజకీయ వ్యవస్థ వ్యాపారీకరణకు గురికావడం ఆందోళనకరమని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఓటరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వివిధ సంస్థలు, సంఘాల తరపున డాక్టర్ టి.సేవాకుమార్, జి.వెంకట్రావు, ఎం.కళాధర్, ఎమ్.డి. అక్బర్, సి.హెచ్.కుమార్, అబ్దుల్ సలీం, ఎన్.భావన్నారాయణ, సి.హెచ్. విద్యాసాగర్, ఎమ్.రాజేశ్వరరావు, బి.శ్రీనివాసరావు, పి.ఎస్.శేఖరరెడ్డి పాల్గొన్నారు.



నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు

ముస్లిములపై దాడికి అవాజ్ నిరసన

ప్రజాశక్తి-గుంటూరు

ఢిల్లీలో నమాజ్ చదువుతున్న ముస్లిముపై కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని పోలీసులు బూటు కాళ్లతో తన్ని దుర్మార్గంగా వ్యవహరించిన తీరును నిరశిస్తూ స్థానిక బి.ఆర్.స్టేడియం వద్ద ఆవాజ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమానికి అవాజ్ జిల్లా అధ్యక్షులు ఎస్.కె.బాషా అధ్యక్షత వహించారు. ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎ చిష్టీ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిజెపి తన మతోన్మాద అజెండాను తీవ్రతరం చేస్తోందని, అందులో భాగంగానే దేశవ్యాప్తంగా మైనారిటీలపై దాడులు చేస్తోం దని విమర్శించారు. ఈ రకంగా మత ఉద్రిక్తలను రెచ్చగొట్టి ఓటు బ్యాంకు రాజకీయాలను ఉపయోగించుకుని తిరిగి అధికారంలో రావాలని చూస్తోందన్నారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి మాట్లాడుతూ దేశ సమైక్యతను సమగ్రతను విచ్ఛిన్నం చేసే కార్యక్రమాలకు బిజెపి పార్టీ పూనుకుంటుందని, పదేళ్లుగా అన్ని వర్గాలు తీవ్రమైన అసంతృప్తి నెలకొన్న నేపథ్యంలో దీన్ని పక్కదోవ పట్టించేందుకు ఈ మతోన్మాద దుశ్చర్యలకు పాల్పడడం దుర్మార్గమని అన్నారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు వి.వి.కె సురేష్, సమాచార హక్కుల కార్యకర్త ఎస్.కె బాజీ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ, నాయకులు లక్ష్మణరావు, సత్యనారాయణ, ఆవాజ్ నగర నాయకులు షేక్.సైదా ఖాసింహలీ, యూసుఫ్, జన్నత్ పాల్గొన్నారు.



సమావేశ:లో మాట్లాడుతున్న రమాదేవి

14న మండలాల్లో నిరసనలు జయప్రదం చేయండి

ప్రజాశక్తి-గుంటూరు

రైతులు మార్చి 14న తలపెట్టిన చలో ఢిల్లీకి మద్దతుగా అదేరోజు మండల కేంద్రాల్లో జరిగే సంఘీభావ కార్యక్రమాల్లో కార్మిక వర్గంపెద్ద సంఖ్యలో పాల్గొనాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి పిలుపునిచ్చారు. ఆదివారం సిఐటియు జిల్లా విస్తృత సమావేశం దండా లక్ష్మీనారాయణ అధ్యక్షతన పాత గుంటూరులోని యూనియన్ జిల్లా కార్యాలయంలో జరిగింది. రమాదేవి మాట్లాడుతూ రైతులు పండిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, మద్దతు ధరలు ప్రకటించాలని, కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని కోరుతూ జరుగుతున్న ఆందోళనకు మద్దతుగా చలోఢిల్లీ కార్యక్రమం జరుగుతుందన్నారు. కావున రైతులకు మద్దతుగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున 14వ తేదీన సంఘీభావం తెలపాలన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ కార్మిక కర్షక ఐక్యతతోనే కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టాలని, దానిలో భాగంగా మండల కేంద్రాల్లో జరిగే నిరసనల్లో రైతులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిఐటియు కార్యదర్శి శివాజీ, బి.లక్ష్మణరావు, ఉపాధ్యక్షులు మస్తాన్‌వలి, కె.శ్రీనివాసరావు, రాధా, సుకన్య పాల్గొన్నారు.

త్రికోటేశ్వరుని ఆలయ ఆదాయం రూ.1.63 కోట్లు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా



మహాశివరాత్రి సందర్భంగా జరిగిన కోటప్పకొండ తిరునాళ్లలో త్రికోటేశ్వర ఆలయానికి రూ.1.63 కోట్ల లభించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి జి.శ్రీనివాసరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పూజ టికెట్ల అమ్మకం ద్వారా రూ.54,99,638, ప్రసాదం అమ్మకం ద్వారా రూ.35,92,950, అన్నదానం, ఇతర సేవలు, స్కీముల ద్వారా రూ.2,01,776, హుండీలు ద్వారా రూ.70,53,863, మొత్తంగా రూ.1,63,48,227 ఆదాయం సమకూరినట్లు పేర్కొన్నారు. వెండి 506 గ్రాములు, బంగారం 49 గ్రాములు బంగారం వచ్చిందని తెలిపారు. హుండీల లెక్కింపులో ఉత్సవ అధికారి చంద్రకుమార్, ఉప కమిషనర్ కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీధర్‌రెడ్డి, నరసరావుపేట దేవాదాయశాఖ పరిశీలకులు మంజూష, కెనరా బ్యాంక్, తంగేడుమల్లి, దేవాదాయ శాఖ, ఆలయ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

ఐదేళ్లలోపు చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

శిశువు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ అన్ని రకాల వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో వేయిస్తున్నామని పల్నాడు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ బి.గీతాంజలి చెప్పారు. శిశువుల ఆరోగ్య పరిరక్షణ కోసం వైద్యారోగ్యశాఖ సూచనలు పాటిస్తూ, కార్యక్రమాలను నిత్యం పర్యవేక్షిస్తున్నామని అన్నారు. ఆశా, అంగన్వాడీ, పారా మెడికల్ సిబ్బంది ద్వారా తల్లిదండ్రులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించడంతో పాటు అనారోగ్య లక్షణాలు గుర్తించి నివారించే దృష్ట్యా వైద్యారోగ్య శాఖ ప్రవేశపెట్టిన శాన్స్ సర్వే చేస్తున్నామన్నారు. వైద్య సిబ్బంది ఇప్పటికే ఐదేళ్లలోపు చిన్నారుల ఆరోగ్య సర్వేలో అనారోగ్య లక్షణాలు గుర్తించి వారికి అవసరమైన మందులు, చికిత్స ఇస్తున్నారని వివరించారు. ఈ మేరకు ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు అంశాలను వివరించారు.

- **క్రమం తప్పకుండా టీకాలు, ఇతర మందులు**
- **తల్లిదండ్రుల్లోనూ అవగాహన కల్పించేలా కార్యక్రమాలు**
- **ప్రజాశక్తితో పల్నాడు జిల్లా జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ బి.గీతాంజలి**

ఇంటర్వ్యూ

జిల్లాలో ఐదేళ్లలోపు చిన్నారులు ఎంతమంది?

జిల్లాలోని 28 మండలాలలో 1.86 లక్షల మంది ఐదేళ్లలోపు చిన్నారులున్నారు. వీరికి వ్యాధి నిరోధక శక్తిని పెంచేందుకు వైద్యారోగ్య శాఖ నిపుణుల సూచనలు మేరకు వ్యాధి నిరోధక టీకాలు ఇస్తున్నాం. ఈ ప్రకక్రియను లక్ష్యం మేరకు పూర్తి చేసేందుకు నిత్యం పర్యవేక్షిస్తున్నాం. చిన్నారుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ చూపేలా అవగాహన కల్పిస్తున్నాం.



చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు తీసుకుంటున్న చర్యలు?

జిల్లాలోని 1527 మంది ఆశాలు, 981 మంది పారామెడికల్ సిబ్బంది, 2030 అంగన్వాడి సెంటర్లలోని అంగన్వాడీల ద్వారా తల్లిదండ్రులకు ఇతర ప్రాంతాల నుండి వచ్చే చిన్నారులకు సైతం వ్యాధి నిరోధక టీకాలు ఇస్తున్నాం. వారి ఆరోగ్య వివరాలను కూడా వైద్య ఆరోగ్యశాఖ నిర్దేశించిన యాప్‌లో నమోదు చేస్తున్నాం. నవజాత శిశువుల ఆరోగ్యం దష్ట్యా ఎప్పటికప్పుడు గృహ సందర్శన ద్వారా ఆరోగ్య పర్యవేక్షణ, అందుకోసం ఆశా కార్యకర్తలకు ఇచ్చిన ఆరోగ్య పరీక్షల కిట్లను ఉపయోగించి ఏవైనా అనారోగ్య లక్షణాలు గుర్తిస్తే వెంటనే వైద్యుల దృష్టికి తేవాలని అవగాహన కల్పిస్తున్నాం. చిన్నారుల్లో నిమోనియా, ఇతర శ్వాసకోశ సంబంధ వ్యాధుల లక్షణాలను తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నాం.

క్షేత్రస్థాయిలో సిబ్బంది కృషి ఎలా ఉంది?

ఆశా, పారా మెడికల్ అంగన్వాడీ సిబ్బంది పనితీరు బాగుంది. వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడంతో పాటు వైద్యారోగ్య శాఖ పంపిణీ చేస్తున్న విటమిన్ టాబ్లెట్లు, సిరప్‌లను చిన్నారులకు సకాలంలో ఇస్తున్నారో? లేదో? తల్లిదండ్రులను అడిగి తెలుసుకోవడం, ఇవ్వకపోతే ఇచ్చేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు సమర్ధవంతంగా చేస్తున్నారు. షెడ్యూల్ ప్రకారం వ్యాధినిరోధక టీకాల నిర్వహణ అటు క్షేత్ర స్థాయిలోనూ ఇటు ఆరోగ్య కేంద్రాల్లోనూ, ముందస్తుగానే ఆ పరిధిలోని టీకా అర్హుల జాబితాను సిద్ధం చేసుకొని వారికి తెలియజేయడం, వాటి ఆవశ్యకతపై అవగాహన కల్పించడంలో చురుగ్గా పని చేస్తున్నారు.

పిల్లలకు ఏయే టీకాలు, మందులు ఇస్తున్నారు?

చిన్నారుల్లో ప్రధానంగా పోలియో, డిఫ్తీరియా, ధనుర్మాతం, మీజిల్స్ రూబెల్లా వంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా టీకాలు పంపిణీ చేస్తున్నాం. మల్టీ విటమిన్ సిరప్‌లను 9 నెలల చిన్నారుల నుండి ఐదేళ్ల చిన్నారుల వరకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఇస్తున్నాం. ఆరు నుండి పదేళ్లలోపు పిల్లలకు రక్త హీనత నివారణకు ఐరన్ టాబ్లెట్లు, కోరింత దగ్గు నివారణకు వ్యాక్సిన్లు ఇస్తున్నాం. గర్భిణులకు టిటి ఇంజెక్షన్లు చేస్తున్నాం. చిన్నారుల్లో ఎదుగుదల, పౌష్టికాహార లోపాన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పరిశీలిస్తాం. లోపాలను గుర్తిస్తే వెంటనే సంబంధిత ఎన్ఆర్సి కేంద్రాలకు రిఫర్ చేస్తున్నాం.

ఇటీవల ఎవరైనా పోలియోబారిన పడ్డారా?

పల్నాడు జిల్లా ఏర్పడ్డాక ఈ రెండేళ్లలో ఇంతవరకు ఒక్కరు కూడా పోలియో బారిన పడలేదు. పోలియో అనుమానిత లక్షణాలు గమనిస్తే వెంటనే ప్రాథమిక చికిత్స ప్రారంభించి చిన్నారుల రక్త నమూనాలతో పాటు మల, మూత్ర నమూనాలను మద్రాసు పంపించి పరీక్షలు చేయిస్తున్నారు. వాటి రిపోర్టుల ఆధారంగా చికిత్స అందిస్తున్నాం. ఈ ఖర్చునంతా ప్రభుత్వమే భరిస్తుంది.

ప్రసవ సమాయాల్లో తీసుకుంటున్న చర్యలు

హైరిస్క్ గర్భిణులను ప్రసవ తేదీకి ముందుగానే నిర్దేశించిన ఆసుపత్రిలో చేర్పిస్తే అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంటూ మాతా, శిశు మరణాలు సంభవించకుండా జాగ్రత వహిస్తాం. శిశువుకు అవసరమయ్యే అత్యవసర వైద్య సేవ కేంద్రాలైన ఎన్ఐసియు, పిఐసియు విభాగాలు లింగంగుట్లలోని డాక్టర్ వైఎస్ఆర్ జిల్లా ఆస్పత్రిలో ఏడాది కింట నుండి అందుబాటులో ఉన్నాయి. చిన్నారుల ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణపై వైద్యారోగ్య శాఖ, ఐసిడిఎస్ సమన్వయంతో సమావేశాలు నిర్వహిస్తూ నివేదికలు పరిశీలిస్తాయి.

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా